RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 2 పేజీలు - 8

సంచిక (Issue) : 145 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 18, సెప్టెంబర్, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahababubad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



నేషన్ ఫస్ట్ అన్నదే మోడీ నినాదం 5లో



ఇన్నాళ్లూ సెప్టెంబర్ 17 గుర్తుకు రాలేదా..? 5లో

# విద్వేష రాజకీయాలను బద్దలుకొట్టాలి

- దేశంలో మతోన్మాద శక్తుల విచ్ఛిన్నకర ధోరణులు
- అప్రమత్తంగా లేకుంటే మనమంతా ఆగం అయిపోతాం
- ఏ మాత్రం ఏమరుపాటు వహించినా తెలంగాణ అల్లకల్లోలం
- అభివృద్ధిలో దూసుకుపోతున్న మనం అంధకారంలో పడరాదు
- తెలంగాణ ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధితో సాగుతున్నాం
- కొంత నిర్లక్ష్యం కారణంగా 56 ఏళ్లు ఉమ్మడి పాలనలో మగ్గాం
- అన్ని ప్రాంతాల మాదిరే హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనం
- పబ్లిక్ గార్డెన్స్‌లో ఘనంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు
- జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం కెసిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): దేశంలోనూ, రాష్ట్రంలోనూ మతోన్మాదశక్తులు పేట్రేగి పోతున్నాయని అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిందేనని ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. ఏమాత్రం ఏమరుపాటుతో ఉన్నా, తెలంగాణ ఛిద్రం కాగలదని అన్నారు. తమ సంకుచిత ప్రయోజనాల కోసం సామాజిక సంబంధాల నడుమ ముళ్లకంపలు నాటుతున్నాయని,. విద్వేషపు మంటలు రగిలిస్తూ, విష వ్యాఖ్యలతో ఆజ్యం పోస్తున్నాయని అన్నారు. మనుషుల మధ్య ఈ రకమైన విభజన ఏ విధంగానూ సమర్ధనీయం కాదని, మతం చిచ్చు విజృంభిస్తే అది దేశం, రాష్ట్రం జీవికనే కబళిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. ఎనిమిదేళ్లలో తెలంగాణ జీవన ముఖచిత్రం ఎంతగానో మారిపోయిందని కేసీఆర్ తెలిపారు. పచ్చని పొలాలతో, చక్కని మౌలిక వసతులతో శాంతికి నెలవుగా తెలంగాణ అలరారుతున్న దన్నారు. తెలంగాణ ఏర్పాటు అన్నది ప్రజల కోరిక మేరకు జరిగిందని, వారు కోరుకున్న విధంగానే సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తూ రాష్ట్రం ప్రగతిబాటలో పయనిస్తున్నదని అన్నారు. ఈ తరుణంలో మతతత్వ శక్తులు బయలుదేరి తమ వికృత ప్రయత్నాలతో తెలంగాణ సమాజాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ఏ దేశమైనా, ఏ సమాజమైనా తన చుట్టూ - మిగతా 2లో



## తెలంగాణ ప్రజలు స్వప్నించినట్లుగానే అభివృద్ధి

- దేశంలో అంతర్భాగం అయ్యేనాటికే సొంత రాష్ట్రం
- ఆనాడే అభివృద్ధి దిశగా ప్రణాళికలతో ముందుకు
- ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం ఓ మలుపు
- అదే స్ఫూర్తితో అభివృద్ధిలోనూ దేశానికి ఆదర్శం
- జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకల్లో సీఎం కేసీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): స్వాతంత్ర్యానికి పూర్వమే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. భారత దేశంలో తెలంగాణ అంతర్భాగంగా - మిగతా 2లో

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం



- ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి
- విమోజనోత్సవాలను నిర్వహించడంలో ఇంతకాలం రాజకీయం
- కేంద్రం ముందుకు రావడంతో ఇప్పుడు అంతా కదిలారు
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన హోంమంత్రి అమిత్‌షా
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు..హాజరైన ఏక్‌నాథ్ షిండే

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): హైదరాబాద్ విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్రహోంమత్రి అమిత్ షా అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం వెంటనే రాలేదన్నారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు.. ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ ముగింపు పలికారని అమిత్ షా కొనియాడారు. పటేల్ పోలీస్ యాక్షన్‌తో నిజాం సైన్యం తలవంచిందన్నారు. పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం తలవంచారని..13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. పటేల్ లేకపోతే హైదరాబాద్ విమోచనానికి మరింత సమయం పట్టేదని అమిత్ షా పేర్కొన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేంద్ర హోంమత్రి అమిత్ షాతెలంగాణ ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజాం పాలన నుంచి విముక్తి లభించి 75 ఏళ్లు గడిచినా ఎవరూ విమోచన దినోత్సవ వేడుకలు జరపడానికి ముందుకు రాలేదని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా - మిగతా 2లో



# గిరిజనులకు 10% రిజర్వేషన్లు

## దేశ వ్యాప్తంగా గిరిజనలందరికీ సమాన హోదా..!?

## గిరిజనుల రిజర్వేషన్లు ఇస్తారా... మేమే అమలు చేసుకోవాలా?

- 10 శాతం రిజర్వేషన్లపై వెంటనే తేల్చండి
- లేదంటే మేమే జీవో ఇచ్చి అమలు చేస్తాం
- మోడీ తీరుపై ఘాటు విమర్శలు
- దళితబంధు తరహాలో గిరిజనబంధు అమలు
- గిరిజన,బంజారాల ఆత్మీయ సమావేశంలో సిఎం కెసిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు):రాష్ట్రంలోని గిరిజనులకు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. ఇందుకు సంబంధించిన జీవోను వారం రోజుల్లో విడుదల చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివాసీ, బంజారాల ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి గిరిజనులు, - మిగతా 2లో

## ప్రధాని మోడీకి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): ప్రధాని నరేంద్ర మోదీకి సిఎం కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సీఎం కేసీఆర్ ప్రార్థించారు. దేశానికి ఇంకా చాలా ఏండ్లు సేవ చేసేలా ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ ప్రార్థించారు. ఈ మేరకు లేఖ ద్వారా శుభాకాంక్షలు పంపారు.




# చీతాలొచ్చేశాయ్..

- కునో నేషనల్ పార్క్‌లో చేరిన చీతాలు
- 8 చీతాలను వదిలి ఫోటోలు తీసుకున్న మోడీ
- నమీబియా నుంచి ప్రత్యే విమానంలో చేరిక

భోపాల్,సెప్టెంబర్17(ప్రజామంటలు): నమీబియా నుంచి వచ్చిన 8 చీతాలను ప్రధాని మోడీ మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లోకి అధికారికంగా వదిలారు. బోయింగ్ విమానం బి747 జంబోజెట్‌లో తీసుకువచ్చిన చిరుత పులులను పార్కులోని ఎన్ క్లోజర్ లో విడిచిపెట్టారు. అనంతరం మోడీ స్వయంగా ఆ చీతాల ఫోటోలు తీశారు. చీతాలను కునో నేషనల్ పార్క్‌లోకి విడిచిపెట్టేందుకు మధ్యప్రదేశ్ గ్వాలియర్ కు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం శివరాజ్ - మిగతా 2లో



## ప్రజానాడి






# దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్‌తోనే స్వాతంత్ర్యం

- సర్దార్ పటేల్‌తోనే హైదరాబాద్‌కు విముక్తి
- సాయుధ పోరాట సమయంలో బిజెపి ఎక్కడుంది
- ఎనిమిదేళ్లుగా కెసిఆర్ ఎందుకు వేడుకలు నిర్వహించలేదు
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరించిన పిసిసి చీఫ్ రేవంత్
- తెలంగాణ తల్లి విగ్రహ నమూనా ఆవిష్కరణ

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): దేశంతో పాటు రాష్ట్రానికి స్వాతంత్ర్యం తీసుకునివచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ కొందరు - మిగతా 2లో

## తెలంగాణ విమోచనమే.. విలీనం కానేకాదు!

- బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన బండి
- ఇన్నేళ్లు కేసిఆర్ ఎందుకు జరపలేదని విమర్శ
- విమోచనపై వివాదాలు తగవన్న వెంకయ్యనాయుడు

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల



సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ రోజు విమోచన దినోత్సవమే పునరుద్ఘాటించారు. విమోచన దినోత్సవం జరపక పోవడం తెలంగాణ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. చరిత్రను తెరమరుగు చేసే ప్రసక్తే లేదన్నారు. దారుసలాంలో - మిగతా 2లో



## విచ్చిన్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- భారత్‌లో విలీనమైన శుభ సందర్భం
- సెప్టెంబర్ 17కు ఉన్న ప్రత్యేకత అదే
- జెండా ఆవిష్కరించి ప్రసంగించిన కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,సెప్టెంబర్17(ప్రజామంటలు): తెలంగాణ ప్రజా స్వామిక స్వేచ్ఛ పొందదానికి ఆనాటి యావత్ సమాజం ఉద్యమిం చిందని.. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలుస్తాయని ఐటీ, మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ - మిగతా 2లో

# తెలంగాణ ప్రజలు స్వప్నించినట్లుగానే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మారిన తర్వాత 1948 నుండి 1956 వరకు సొంతరాష్ట్రంగా వెలుగొందింది. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా హైదరాబాద్ రాష్ట్రం కొనసాగింది. మిగులు నిధులతో కూడిన నాటి హైదరాబాద్ రాష్ట్రం ఆనాడే అభివృద్ధి దిశగా ప్రణాళికలు నిర్మించుకొని, అడుగులు వేయటం ప్రారంభించిందని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్



ప్రసంగించారు. ఆనేతలు హిమాచలం అన్ని వర్గాల ప్రజల్లో దేశం పట్ల విశ్వాసాన్ని నెలకొల్పడానికి నాటి భారత పాలకులు చేసిన కీలకమైన కృషి వల్ల నేడు మనం చూస్తున్న భారతదేశం ఆవిష్కృతమైందని సీఎం కేసీఆర్ తెలిపారు. మహాత్మాగాంధీ నెలకొల్పిన సామరస్య విలువలు భూమికగా, జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యం, మతాలకు అతీతంగా దేశభక్తి భావనను



పాదుకొల్పిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి నేతలు చేసిన అవిరళ కృషి వల్ల ఒక్కొక్క చిక్కు ముడి వీడిపోయింది. భారతదేశం ఏకీకృతమైందని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ విభిన్నంగానైతే ఉండాలని ప్రజలు స్వప్నించారో, సంభావించారో.. అదేవిధంగా నేడు తెలంగాణ అన్ని రంగాల్లోనూ అగ్రగామి రాష్ట్రంగా పురోగమిస్తున్నది. రాష్ట్రం ఏర్పడినదినాడు ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ పురోగమించింది. దేశానికే దారిచూపే టార్చ్ బేరర్ గా నిలిచింది. విద్యుత్తు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, ప్రజా సంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాలలో అనతికాలంలోనే అద్భుతాలను ఆవిష్కరించి దేశానికే దిశానిర్దేశనం చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం అవలంబించిన ప్రగతిశీల, పారదర్శక విధానాల వల్ల రాష్ట్ర సంపద గణనీయంగా పెరిగిందని కేసీఆర్ తెలిపారు.

1956లో దేశంలో జరిగిన రాష్ట్రాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణ ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ-ఆంధ్రలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి తెలంగాణ ప్రజలలో తాము మోసపోయినామనీ, తాము దోపిడీకి గురవుతున్నామనే ఆందోళన గూడు కట్టుకుంది. ఇరుప్రాంతాల మధ్య భావ సమైక్యత చోటు చేసుకోలేకపోగా సఖ్యత కూడా ఏర్పడలేదు. అందువల్లనే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన దశాబ్దకాలంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమం ఎగిసిపడింది. సమస్యను పరిష్కరించాల్సిన ఆనాటి కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా సాచివేత ధోరణిని అవలంబించింది. తెలంగాణ ప్రజల న్యాయమైన ఆకాంక్షను పట్టించుకోకుండా గాలికొదిలేసింది. తెలంగాణ ప్రజలు భయపడినట్లుగానే సమైక్య రాష్ట్రంలో అన్నిరంగాల్లో దారుణమైన వివక్ష అమలైంది. ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష క్రమేపీ బలపడుతూ వచ్చిందని కేసీఆర్ గుర్తు చేశారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తానే స్వయంగా సారథ్యం వహించి, ఉద్యమ శంఖం పూరించాను. తెలంగాణ ప్రజలందరినీ ఒక్కటిచేసి, పద్నాలుగేళ్లు అవిశ్రాంత పోరాటాన్ని నడిపించాను. లక్ష్య సాధన కోసం మరణం అంచులదాకా వెళ్లేందుకు సిద్ధపడ్డాను. తెలంగాణ ఉద్యమం అంతకంతకూ తీవ్రం కావడంతో ఢిల్లీ ప్రభుత్వం దిగివచ్చింది. ప్రజా ఉద్యమం ఆశించిన గమ్యాన్ని ముద్దాడింది. 2014 జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం సాకారమైంది. 2013-14లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్ర జీఎస్డీపీ 5 లక్షల 5 వేల 849 కోట్ల రూపాయలు కాగా, 2021-22 నాటికి 11 లక్షల 54 వేల 860 కోట్ల రూపాయలకు పెరిగింది. తలసరి ఆదాయం పెరుగుదలలోనూ తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటును అధిగమించింది. 2014 -15 లో రాష్ట్ర తలసరి ఆదాయం 1 లక్షా 24 వేల 104 రూపాయలు కాగా, 2021-22 నాటికి 2 లక్షల 78 వేల 833 రూపాయలకు పెరిగింది. జాతీయ సగటు కన్నా మన రాష్ట్ర తలసరి ఆదాయం 86 శాతం అధికం కావడం మనందరికీ గర్వకారణం. సంపదను పెంచాలి.. పేదలకు పంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. అనేకరకాల సంక్షేమ పథకాల ద్వారా ఏటా 50 వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నది. పేద, బలహీన వర్గాల ప్రజలకు జీవన భద్రతను కల్పిస్తున్నదని కేసీఆర్ తెలిపారు.



# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఇన్నాళ్లూ ఈ వేడుకలు నిర్వహించడానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని తెలిపారు. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగాయన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు. అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ వల్లే ఇదంతా సాధ్యమైందని అమిత్‌షా పేర్కొన్నారు. విమోచన దినాన్ని కొందరు రాజకీయంగా వాడుకోవడం దుర్మార్గమని అమిత్ షా పేర్కొన్నారు. విమోచన దినం జరిపేందుకు ఇన్నాళ్లు ఏ ప్రభుత్వం సాహసించలేదన్నారు. తెలంగాణను పాలించిన పార్టీలన్నీ ఓటు బ్యాంకు కోసమే పనిచేశాయన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదన్నారు. విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని మోదీ ఆదేశించారని అమిత్ షా వెల్లడించారు. విమోచన దినోత్సవాన్ని రాజకీయంగా వాడుకోవటం దుర్మార్గ చర్య అని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న వారు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించలేదని అమిత్ షా ప్రశ్నించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తుందనే..వివిధ పేర్లతో కొందరు విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. గతంలో విమోచన దినోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని చురకలంటించారు. కానీ కేంద్రం ఏడాది పాటు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. విమోచనోత్సవాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు శోభాయ మానంగా మారాయి. పోలీసుల కవాతులు, వీవీఐపీల రాక, కళాకారుల నృత్యాలతో విమోచన వేడుకలు నభూతో నభవిష్యత్ అన్నట్లుగా సాగాయి. ఈ వేడుకలకు కేంద్రం హోంమంత్రి అమిత్‌షా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన పుస్తకంలో సంతకం చేసి సందేశాన్ని రాశారు. అమరుల స్థూపానికి నివాళుల ర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేడుకల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రాలంకరణలో ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రాష్ట్ర కళారూపకాల ప్రదర్శనతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు మార్మోగాయి. డప్పుదరువులు, ఒగ్గు కథలతో కళాకారులు హోరెత్తించారు. అమిత్‌షాతో పాటు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు రావడంతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు పోలీసులు. ఈ వేడుకల్లో 3 రాష్ట్రాలకు చెందిన కళానృత్యాలు ఏర్పాటు చేశారు. ఇక ఈ వేడుకలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే హాజరయ్యారు.

# చీతాలొచ్చేశాయ్..

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ చౌహాన్ ఘన స్వాగతం పలికారు. గ్వాలియర్‌లోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ చేరుకున్నారు. ఈ



సందర్భంగా సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు..ఇతర బీజేపీ నేతలు మోడీని సన్మానించి స్వాగతం చెప్పారు. నమీబియా నుంచి వచ్చిన 8 చీతాలు ప్రత్యేకంగా తయారు చేసిన క్వారంటైన్ ఎన్ క్లోజర్స్‌లో కొద్దిరోజుల పాటు ఉండనున్నాయి. రెండు మగ చీతాలను ఒక ఎన్‌క్లోజర్‌లో..ఆడ చీతాని పక్కనే మరో ఎన్‌క్లోజర్‌లో గడపనున్నాయి. 8 చీతాలకు వ్యాక్సిన్‌లు వేశారు. వాటికి సాటిలైట్ కాలర్‌లు కూడా అమర్చారు. ఇండియాలో చీతాల గాండ్రింపులు మరోసారి వినపడాలన్న లక్ష్యంతో... కేంద్రం ఇంటర్‌కాంటినెంటల్ ట్రాన్స్‌లోకేషన్ ప్రాజెక్టును చేపట్టింది. దేశంలో తొలిసారిగా 1952లో వైల్డ్‌లైఫ్ బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో భారత్ లో చిరుతల సంఖ్య దారుణంగా పడిపోయిందని నిర్ణయానికి వచ్చారు. దీంతో చీతాల సంఖ్యను పెంచేందుకు భారత ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇక 1972లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. ఇరాన్ ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఆసియా చీతాలను ఇక్కడకు రప్పించాలని..వాటికి బదులుగా ఆసియా సింహాలను ఇచ్చేలా సంప్రదింపులు జరిగాయి. ఈ సంప్రదింపులు ఆ తర్వాత అటకెక్కాయి. దాదాపు 40 ఏళ్ల తర్వాత అంటే.. 2009లో చర్చలు పునఃప్రారంభమయ్యాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ..ఇందుకు చొరవ చూపారు. మళ్లీ వివిధ కారణాలతో ప్రయత్నాలు ఫలించలేదు. ప్రస్తుతం మోడీ హయాంలో చీతాల తరలింపు విజయవంతమైంది. మొత్తానికి భారత్ కు చీతాలు అడుగుపెట్టాయి. నమీబియా నుంచి వచ్చిన 8 చీతాలను కునో పల్‌పూర్ నేషనల్ పార్క్‌లోనే విడిచిపెట్టడానికి పార్కులో..చీతాలకు అనుకూల వాతావరణం ఉంటుంది. ఇక్కడి సగటు ఉష్ణోగ్రతలు 42.3 డిగ్రీ సెల్సియస్‌గా నమోదవుతాయి. చలికాలంలో 6 నుంచి 7డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతాయి. ప్రస్తుతం పార్క్‌లో 21 చీతాలు ఉన్నాయి. తాజాగా 8 చీతాలను తీసుకొచ్చిన నేపథ్యంలో..పార్కులో 36 చీతాలు ఉండేందుకు అన్ని వసతులు కల్పించారు. పార్కు మొత్తం 748 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. కొత్తగా వచ్చిన చీతాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా రెండు అదనపు పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేశారు.

# విద్వేష రాజకీయాలను బద్దలుకొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ, వాటిలోని మంచి చెడులను అర్థం చేసుకుంటూ అప్రమత్తంగా ముందడుగు వేయాలని సూచించారు. నేటి తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా చిరస్మరణీయులైన ఆనాటి వీరయోధులందరినీ పేరు పేరునా తలుచుకోవడం మన కర్తవ్యం.. వారందరి ఉజ్వల స్మృతికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కొంచెం ఆదమరిచినా ఎంతటి బాధాకరమైన, దౌర్భాగ్యమైన పరిస్థితులు సంభవిస్తాయో తెలుసుకోవడానికి మన తెలంగాణెళి మనకు ఉదాహరణ అన్నారు. ఒకనాడు జరిగిన ఏమరుపాటు వల్ల తెలంగాణ 58 సంవత్సరాలు శాపగ్రస్త జీవితం అనుభవించింది. తాను కోల్పోయిన అస్తిత్వాన్ని తిరిగి నిలబెట్టుకోవడం కోసం ఎంతో పోరాడాల్సి వచ్చింది. ఎంతోమంది జైలుపాలు కావలసి వచ్చింది, ఎన్నో జీవితాలు ఆహుతై పోవాల్సి వచ్చింది. ఆ చరిత్రంతా నేను వేరే చెప్పనక్కరలేదు. అది మనందరి ప్రత్యక్ష అనుభవం. సమీప చరిత్రలోనే జరిగిన తెలంగాణ ఉద్యమంలో మనమందరం ప్రత్యక్ష భాగస్వాములమే. హక్కుల కోసం, అస్తిత్వం కోసం తెలంగాణ సమాజం అనుభవించిన ఘర్షణను తలచుకుంటే నేటికీ నా కళ్లల్లో నీళ్లు సుడులు తిరుగుతాయి. అటువంటి కష్టం,అటువంటి వేదన పొరపాటున కూడా మళ్లీ రాకూడదు. అందుకు నిశిత పరిశీలన, నిరంతర చైతన్యం కావాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. జాతీయ సమైక్యతకు ప్రతీక గా నిలిచే సెప్టెంబర్ 17 సందర్భాన్ని సైతం వక్రీకరించి, తమ సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే నీచమైన ఎత్తుగడలకు ఈ విచ్ఛిన్నకర శక్తులు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఆనాటి చరిత్రతో, పరిణామాలతో వీసమెత్తు సంబంధంలేని ఈ అవకాశవాదులు, ఆషాఢ భూతులు చిల్లర రాజకీయాలతో ఉజ్వలమైన తెలంగాణ చరిత్రను వక్రీకరించి మలినం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని కేసీఆర్ పరోక్షంగా బిజెపిపై మండిపడ్డారు. అత్యంత మేధోసంపత్తితో, క్రియాశీలతతో చురుకుగా స్పందించే తెలంగాణ సమాజం.. తన బుద్ధి కుశలతను ప్రదర్శించి స్వరాష్ట్రాన్ని సాధించు కుందని కేసీఆర్ తెలిపారు. అదే క్రియాశీలతను, బుద్ధి కుశలతను మరోమారు చూపించాలి. జాతి జీవనాడిని తెంచేయాలని చూస్తున్న ఈ దుష్ట, భ్రష్ట శక్తుల కుటిల యత్నాలను తిప్పికొట్టాలి. ఈ విషయంలో రెప్పపాటు కాలం ఆదమరిచినా సమాజం కల్లోలంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని మరోమారు హెచ్చరిస్తున్నానని సీఎం స్పష్టం చేశారు. మీ అందరి అండదండలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన వ్యక్తిగా, అనునిత్యం తెలంగాణ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తిగా, ఈ నేల పై నెలకొన్న శాంతి, సౌభ్రాతృత్వాలను గుండెల నిండా శ్వాసించే వ్యక్తిగా.. ప్రతీ క్షణం ప్రజాశ్రేయస్సు కోసమే పరితపించే వ్యక్తిగా, అన్నింటికి మించి మీ బిడ్డగా ఈ విషయం మీకు చెప్పడం నా కర్తవ్యం. నా గురుతర బాధ్యత అని కేసీఆర్ పేర్కొన్నారు. మీ అందరికీ వినమ్రంగా చేతులు మోడ్చి నమస్కరిస్తూ నేను కోరుకునేది ఒక్కటే.. ఎన్నటికీ ఈ నేల శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలే తప్ప, అశాంతి, అలజడులతో అట్టుడికి పోవద్దు. తిరిగి తెలంగాణ మరో కల్లోలంలోకి జారిపోవద్దు. తెలంగాణ ఇప్పుడు ఎంత వేగంగా పురోగమిస్తున్నదో.. అంతేవేగంతో రాబోయే రోజుల్లోనూ అప్రతిహతంగా అభివృద్ధి పథంలో దూసుకు పోవాలి. జాతినిర్మాణంలో ఉజ్వల పాత్రను నిర్వహించాలి. భారతజాతి జాగృతి కోసం, అభ్యున్నతి కోసం మనవంతు దోహదం చేద్దామని అందరినీ కోరుకుంటూ మరోమారు యావత్ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# గిరిజనులకు 10% రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుమ్రం భీం, సంత్ సేవాలాల్ విగ్రహాలకు సీఎం కేసీఆర్ పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం గిరిజనులను, ఆదివాసీలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్రాన్ని అడిగి అడిగి విసిగిపోయాం. ఇక విసిగి పోదల్చుకోలేదు. మేం వారం రోజుల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తాం. నంరేంద్ర మోదీ జీవోను గౌరవిస్తావా.. ఆ జీవోనే ఉరి తాడు చేసుకుంటావా? అని మనవి చేసుకుంటున్నాం అంటూ కొంచెం గట్టిగానే హెచ్చరిం చారు. ఇప్పటికే మీతో విసిగి పోయాం.. ఇక వేచి చూడలేం. వారం రోజుల్లో తప్పకుండా గిరిజనుల అభ్యున్నతే తమ లక్ష్యమని కేసీఆర్ తేల్చిచెప్పారు. పోడు భూములు పంచిన తర్వాత అసలు భూములు లేని గిరిజనులను తేలుద్దాం. ఆ లెక్కను చూసిన తర్వాత దళితబంధు మాదిరిగా గిరిజన బంధును కూడా అమలు చేయ బోతున్నాం. భూమి, భుక్తి లేకుండా, ఎలాంటి ఆధారం లేని వారికి గిరిజన బంధును తన చేతుల మీదుగా ప్రారంభిస్తాను. సాధించుకున్న స్వరాష్ట్రంలో కులం మతం జాతి అనే బేధం లేకుండా జీవించాలి. ఈ దేశానికి మనం వెలుగు దివిటీలం కావాలి. అవినీతి రహితంగా ఈ ప్రభుత్వాన్ని కాపాడుకుంటున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు. సత్యవతి రాథోడ్ పోడు భూములపై ఏర్పాటు చేసిన కమిటీ గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు కూర్చున్న మీటింగ్‌లో చెప్పాను.




జీవో విడుదల చేసేస్తాం. దాన్ని అమలు చేసి గౌరవం కాపాడుకుంటావా? లేదంటే దాన్ని ఉరి తాడు చేసుకుంటావా? ఆలోచించుకోవాలి మోదీని కేసీఆర్ గట్టిగానే హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు మన గిరిజనజాతి 6 శాతం రిజర్వేషన్లు పొందింది. ఆ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఏడు సంవత్సరాలు గడించింది. ప్రధాని మోదీని అడుగుతున్నప్పటికీ స్పందన లేదు. విభజన రాజకీయాలు మొదలు పెట్టిన అమిత్ షాను అడుగుతున్నాం. మీకేం అడ్డం వస్తుంది. ఎందుకు ఆపుతున్నారు. రాష్ట్రపతి ఆమోదం చేసి పంపిస్తే ఐదు నిమిషాల్లో జీవో విడుదల చేస్తాం. బ్రహ్మాండంగా రిజర్వేషన్లు అమలవుతాయి. ఎందుకు తొక్కిపెడుతున్నారు. చేతులు జోడించి మోదీని అభ్యర్థిస్తున్నా. మా బిల్లుకు రాష్ట్రపతి ముద్ర వేసి పంపించండి అని కోరుతున్నా. రాష్ట్రపతిగా కూడా ఆదివాసీ బిడ్డనే ఉన్నారు. ఆమె బిల్లును ఆపకపోవచ్చని అన్నారు. రాజ్యాంగంలో ఎక్కడా కూడా 50 శాతానికి రిజర్వేషన్లు మించొద్దని లేదు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. మరి తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదు. ఎందుకు చేతులు రావడం లేదు. ఈ సభ ఏకగ్రీవ తీర్మానం చేస్తోంది. మా బిల్లుకు రాష్ట్రపతి ముద్రవేసి పంపించాలని కోరుతున్నాను. విద్వేష, విభజన రాజకీయాలు చేస్తున్నారు. మాకు వచ్చే న్యాయమైన హక్కు అడుగుతున్నాం. రిజర్వేషన్ల విషయంలో పలుమార్లు నేను స్వయంగా మోదీని అడిగాను. రిజర్వేషన్లు మా న్యాయం, ధర్మం అని అడిగాను. ఏపీ నుంచి విడిపోయిన తర్వాత 6 నుంచి 10 శాతానికి గిరిజనులు పెరిగారని చెప్పినప్పటికీ ఇవ్వట్లేదు. ఈ దేశంలో 8 సంవత్సరాల్లో ఏ వర్గం ప్రజలకైనా మంచి పని చేసిందా? మనం కూడా ఈ దేశంలో భాగమే కదా? మన హక్కులు ఎందుకు ఇవ్వడం లేదని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి సహా అనేకమంది మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని గిరిజన బిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరో శుభవార్త వినిపించారు. దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధును అమలు చేసి తీరుతామని ప్రకటించారు. భూములు ఎంత వరకు ఉన్నాయో చూద్దాం. పోడు భూములు పంచిన తర్వాత.. అస్సలు భూములు లేకుండా ఉన్న గిరిజనులెవరో చూద్దాం. ఆ లిస్ట్‌ను తెప్పించాలని సీఎస్‌కు చెప్పా. ఆ లిస్ట్ ఒకసారి వస్తే ఏదైనా దళితబంధ.. ఇంటికి రూ.10లక్షలు ఇచ్చి ఆదుకున్నమో.. గిరిజనబంధు కూడా స్టార్ట్ చేయబోతున్నామన్నారు. తప్పకుండా భూమిలేకుండా, భుక్తి లేకుండా, ఏ ఆధారం లేకుండా ఉండే గిరిజనబిడ్డలకు సైతం గిరిజనబంధును కూడా నా చేతులతో నేనే ప్రారంభిస్తానని హామీ ఇస్తున్నా. వెలుసుబాటు కూడా చూసుకొని ఆ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. సాధించుకున్న స్వరాష్ట్రంలో కులం, జాతి, మతం అనే బేధం లేకుండా అందరం అన్నదమ్ముళ్లా మనం కలిసి జీవించాలే. ఒకరినొకరు ప్రేమించుకునే గొప్ప సమాజం నిర్మాణం కావాలే. దేశానికి వెలుగు దివిటీలను కావాలని ముందుకుసాగుతున్నాం అన్నారు. అమాయకులైన గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నారు. వారికి ఇవ్వడానికి భూములు గుర్తించాం. కమిటీలు ఏర్పాటు చేశాం. అందుకు సంబంధించిన 140 జీవో జారీ చేశాం. అందరూ యాక్టివ్‌గా ఉండి నివేదికలు పంపిస్తే పట్టాలిస్తాం. గిరిజన సోదరుల కోసం తండాలను పంచాయతీలుగా చేశాం. తండాలు, ఆదివాసీ గూడెంలలో వారే పరిపాలించుకుంటున్నారు. మూడు ఫేజుల కరెంట్ ఇస్తున్నాం. గురుకులాలను ఏర్పాటు చేశాం. రూ. 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం. మిషన్ భగీరథ ద్వారా తండాలకు, గూడెంలకు మంచినీరు అందిస్తున్నాం. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో ఇచ్చే నీళ్లే.. ఆదిలాబాద్ గూడెల్లో, అచ్చంపేట చెంచు పెంటల్లో కూడా అందిస్తున్నాం. తండాల్లో విషజ్వరాలు లేవు. ఆకలి చావులు లేవు. కడుపు నిండా అన్నం పెడుతున్నాం. అన్ని పథకాలు అందుతున్నాయి. ఉన్నంతలో మనం చేసుకుంటూ ముందుకు పోతున్నాం. గిరిజన సంస్కృతిని కాపాడుతున్నాం. అనేక పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నాం. మనకు అధికారం రావడంతో ఈ కార్యక్రమాలను సఫలీకృతం చేసుకుంటున్నాం. మన జాతి అప్రమత్తంగా ఉండాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ విమోచనమే..
# విలీనం కానేకాదు!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించిన మేరకు తెలంగాణ ప్రభుత్వం సమైక్యత దినోత్సవం జరుపుతోందని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలు చేస్తుందన్నారు. ఒవైసీ కుటుంబానికి కేసీఆర్ దాసోహం అయ్యారని, రాష్ట్ర ప్రభుత్వం నేడు సెలవు ప్రకటించడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఎగురవేయాలని ఆదేశాలు ఇవ్వకుండా.. సెలవు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన తర్వాతనే సీఎం కేసీఆర్ ఉత్సవాల నిర్వహణకు పూనుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా.. భాజపా రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ నివాళులు అర్పించారు.

అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది తర్వాత తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి లభించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ఏడాదిపాటు ప్రజలు ఎంతో నరకయాతన అనుభవించి, భరించారని తెలిపారు. తరవాత నాటి భారతదేశ హోంమంత్రి పటేల్ సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలోను ప్రారంభిస్తే, 17వ తేదీన ప్రజలకు విముక్తి లభించిందని, దీన్నే తెలంగాణ విమోచన దినోత్సవంగా నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి ఎందరో మహానుభావులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వీరి అందరి త్యాగాల ఫలితమే నేడు ఈ తెలంగాణ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిందని బండి సంజయ్ అన్నారు. దారుసలాం నుంచి అనుమతి లభించాకే తెలం గాణ ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తామని ప్రకటిం చిందని ఆరోపించారు. మల్కాజిగిరిలో ఉన్న హాస్టళ్లలో పాచిపోయిన అన్నం పెడుతున్నారని, ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ఇంత ఘోరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

# దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్‌తోనే స్వాతంత్ర్యం

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వక్రీకరించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని రేవంత్ అన్నారు. స్వాతంత్ర్య సాయుధ పోరాట సమయానికి భాజపా అసలు పుట్టలేదని పేర్కొన్నారు. స్వార్థ రాజకీయాల కోసమే విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన బిజెపిపై మండిపడ్డారు. రెడ్డిరాజకీయ కోణంలోనే విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ స్వాంతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయజెండా ఎగురవేసి కొత్తగా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహానికి రూపకల్పన చేశారు. హిందు, ముస్లింల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇవాళ కొందరు చరిత్రను వక్రీకరించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. తెలంగాణ అంటేనే కాంగ్రెస్. కమ్యూనిస్టులతో కలిసి భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేశారు. చరిత్రను నేడు కొందరు వక్రీకరిస్తున్నారు. ఆనాడు 563 సంస్థానాలను భారత్‌లో విలీనం చేశారు. హైదరాబాద్ లాగానే గుజరాత్‌లోని జునాఘడ్‌లో వేడుకలు ఎందుకు జరపట్లేదని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. నెహ్రూ ఆదేశాల మేరకే పటేల్ హైదరాబాద్‌ను విలీనం చేశారు.



ఎంతో మంది ఉద్యమకారుల వీరోచిత పోరాటమే ఈ స్వేచ్ఛ అని అన్నారు. అమరులు, వీరులను స్మరించు కుంటూ.. వారి గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బైరాన్‌పల్లి ఘటనలు తెలంగాణలో చాలా జరిగాయని తెలిపారు. ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం దండు కట్టింద్రు.. దళంగా కదిలింద్రు అని గుర్తుచేశారు. ఎనిమిదేళ్లుగా సెప్టెంబర్ 17 ఉత్సవాలు చేయని తెరాస సర్కార్‌కు ఇప్పుడే గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. 1950లో గాంధీ భవన్‌కు సర్దార్ వల్లభాయ్ పటేల్ పునాదులు వేశారన్నారు. పటేల్‌కు పూలదండ వేసే నైతిక హక్కు కూడా భాజపాకు లేదని అన్నారు. 'దేశంలో మోదీ సర్కార్ విస్తరించడానికి కుట్రలు చేస్తుంది. కార్పొరేట్ కంపెనీలకు దేశాన్ని దోచిపెడు తుంది. విడగొట్టే పనిలో మీరున్నరు.. కలిపే పనిలో మేమున్నాం. వాట్స్ ఆఫ్ యూనివర్సిటీలో ఓవర్ నైట్ పని చేసి యువతను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇక కేసీఆర్ స్వీయ చరిత్ర, కుటుంబ చరిత్ర రాసుకోవడానికి అసలు చరిత్రను వక్రీకరిస్తున్నాడు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 'టీఎస్'ను 'టీజీ'గా మారుస్తాం. అందెశ్రీ రాసిన పాటను రాష్ట్ర గీతంగా చేస్తాం. కొత్త జెండా రూపుద్దిద్దుకుంటుంది. దానికి యువత, కవులు కళాకారుల మేధావుల ఆలోచనలు పంపాలి. సబ్బండ వర్గాల ప్రజల తల్లిగా తెలంగాణ తల్లిని రూపొందిస్తున్నామని' రేవంత్‌రెడ్డి తెలిపారు. చాకలి ఐలమ్మ వీరత్వం, మల్లు స్వరాజ్యం ధీరత్వం కలగలిపిన విధంగా.. రాష్ట్ర సంస్కృతికి నిలువుటద్దంగా రూపకల్పన చేసినట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేయడం లేదని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ప్రదర్శనకు మాత్రమే అక్కడ ఉంచినట్లు తెలిపారు. తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని ఆకాశానికి ఎగరే విధంగా జెండా రూపొందిస్తా మన్నారు. కేసీఆర్ పెట్టిన కుంపటిని బీజేపీ అందిపుచ్చుకుని మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని రేవంత్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పొన్నాల లక్ష్మయ్య,గీతారెడ్డి, అంజనీకుమార్,షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ వల్లెపు అనిత

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని



భీమదేవరపల్లి మండలం నూతన గ్రామ పంచాయతీ విశ్వనాథ కాలనీ గ్రామంలో లబ్ధిదారులకు శనివారం పెన్షన్ కార్డులను గ్రామ సర్పంచ్ వల్లెపు అనితా రమేష్ పంపిణీ చేశారు. గ్రామంలో 19 మందికి పెన్షన్ కార్డులను పంపిణీ చేశామన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ విమోచన దినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.



నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా జూబ్లీ ఫంక్షన్ గార్డెన్‌లో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, యువమోర్చా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారని అన్నారు. నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత ఎన్నో చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించిన ఘనత మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుడుగుల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకురాలు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బొట్ల శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంత శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, సందీప్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పులిగిల్ల చంద్రం, తోకల హరీష్, గోధుమల అశోక్ పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సర్వత్ర కృషి చేస్తున్నాం

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి సర్వత్ర కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలలో మంత్రి జడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య, డిసిపి సీతారాం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున లతో పాల్గొని జాతీయ పతాకం ఎగురవేసి, పోలీస్ శాఖ వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలను మంత్రి తిలకించారు.



జనగామ కు 190 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటుకు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించిన కీర్తన చిన్నారులను మంత్రి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆర్డీవో మధుమోహన్ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**రుద్రంగి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రుద్రంగి మండల శాఖ అధ్యక్షులు రాసురి నర్సారెడ్డి,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ అధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం ముందు కేక్ కోసి సంబరాలు



చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతమాత ముద్దుబిడ్డ, నరేంద్ర మోడీ 71 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం విశ్వ గురువుగా, ప్రపంచంలో భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలు పెంపొందిస్తూ ప్రపంచం మెచ్చిన నేతగా ఎదిగిన నరేంద్ర మోడీ గారు, మోడీ గారి సాహసపేతమైన నిర్ణయాల వల్ల భారతదేశం మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతూ రానున్న రోజుల్లో మోడీ గారికి ఆయురారోగ్యాలు నిండు నూరేళ్లు చాల్లగా ఉండాలని, మరింత కాలం ఈ దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, అల్లూరి అశోక్ రెడ్డి, గడ్డం రవి, బోయని రాజు, చింతలపెల్లి పెద్ద గంగారెడ్డి, అల్లూరి రవీందర్ రెడ్డి, దేగవత్ దేవేందర్, గడ్డం గణేష్, గసికంటి సురేష్, మీసాల రవి, మర్రిపెల్లి రాజేశం, అవునూరి నరేష్, మాడిసెట్టి రవి, బనోత్ రమేష్, రాచకొండ గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్ పాఠశాలలో ప్రిన్సిపాల్














గుండేటి గంగాధర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణి చేశారు. డైరెక్టర్ వనమాల గంగాధర్, ఉపాధ్యాయు రాళ్ళు లక్ష్మీ ప్రసన్న, రజని, లిఖిత, పద్మ, అరుణ, తరుణి, శ్వేత, శ్రీనివాస్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**కొడిమ్యాల మండల వ్యాప్తంగా....**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల్లో తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. సంద్రాల పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, విద్యార్థుచే జాతీయ జెండాలను పట్టుకొని వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పెంకాసుల లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఎస్. ఎమ్. సి చైర్మన్ ఇట్న వేణి మహేందర్, ఉపాధ్యాయులు స్వర్ణ, గ్రామస్తులు పెంకా సుల మల్లయ్య, వొడ్నాల సాయి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొడిమ్యాలలో.....**

కొడిమ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం సింగిల్విండో చైర్మన్ మెనేని రాజనర్సింగరావు జాతీయ జెండా ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో వైస్ చైర్మన్ గడ్డం కవిత, డైరెక్టర్లు పాదం శ్రీనివాస్, ఏనుగు లక్ష్మారెడ్డి, ఈరు శంకరయ్య, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎడమల అభిషేక్ రెడ్డి, దుబ్బాక రాధ, పర్లపెల్లి ఆనందం, సురభి సాగర్ రావు, కనకట్ల రమేష్, మహంకాళి గంగరాజం, సీఈఓ వొడ్నాల గంగాధర్, రైతులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కొడిమ్యాల మోడల్ స్కూల్లో.**

కొడిమ్యాల మండల కేంద్రం లోని మోడల్ స్కూల్లో సెప్టెంబర్ 17 "తెలంగాణ జాతీయ సమైక్యత" దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ బి. మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఎర్రోజు శ్రీనివాస్ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో.....**

కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్. పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, సిపి సత్యనారాయణ, నగర మేయర్ వై సునీల్ రావు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్ లోకల్ బాడీస్, శ్యామ్ ప్రసాద్ లాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాట్సల్ టొప్పో, సుడ చైర్మన్ జీవి రామకృష్ణా రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి.

**కరీంనగర్ నగరపాలక సంస్థలో.....**

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, పాల్గొన్న డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు, సిబ్బంది

**కరీంనగర్ రూరల్ కొత్తపల్లిలో.....**

కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏఈ రమణారెడ్డి, ఆరిఫ్,దేవిక, శాలిని, కోమల, రాజు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో**

కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను సంబురంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి జవ్వాజి రేవతి జెండా ఎగురవేశారు. మార్కెట్ యార్డులో చైర్మెన్ వర్థినేని నాగేశ్వరరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ సమావేశమయ్యారు. తకళ్ళపెల్లి లో సర్పంచ్ మొలిగే లక్ష్మి శ్రీనివాస్ లు జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పోతారం గ్రామంలో బిజెపి నాయకులు గొల్లపెల్లి మల్లయ్య జెండా ఎగురవేశారు. సీనియర్ నాయకులు బండ అంజయ్య,















మండల. యూత్ ఉపాధ్యక్షుడు బండ శేఖర్, పెండెం శశిధర్, తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో.....**

కోహెడ మండల కేంద్రములోని తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ సమైక్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని తహసీల్దార్ జావిద్ అహ్మద్ జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బండి రమేష్ బాబు, సీనియర్ సహాయకులు గడ్డం సురేందర్, మండల రెవెన్యూ పరిశీలకులు ఎం హరీష్ కుమార్, టైపిస్ట్ లక్ష్మి విద్యులత, ధరణి ఆపరేటర్ హరీష్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ బాలకృష్ణ, అటెండర్ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**చిగురుమామిడిలో ........**

చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా తాసిల్దార్ కార్యాలయంలో సయ్యద్ మొబిన్ అహ్మద్ పోలీస్ స్టేషన్లో ఎస్సై దాస సుధాకర్. వ్యవసాయ కార్యాలయంలో ఏవో రంజిత్ రెడ్డి, పిఎసిఎస్ ముందు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బిజెపి, సిపిఐ, టీఆర్ఎస్ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆయా శాఖ అధ్యక్షులు ఎగరవేశారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఇందుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ అందే స్వరూప,స్వామి జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ రావు జెండాను ఎగరవేశారు. వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

**జనగామ జిల్లా ప్రెస్టన్ ఇన్ స్టిట్యూట్‌లో......**

జనగామ జిల్లా ప్రెస్టన్ ఇన్ స్టిట్యూట్ లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా స్కూల్ అవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్. పాల్గొన్న హెచ్.ఎం. లక్ష్మి నరసమ్మ, టీచర్స్ బి.జయశీల, బక్క సుమలత, సుమన్, నవనీత, దీప్తి, మేరీ, రవళి, జయానందం, అటెంటర్ యాదగిరి.

**ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో .....**

జాతీయ సమైక్యత దినోత్సవం ని పురస్కరించుకొని ఎల్కతుర్తి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్వో ఆఫీసులో డిప్యూటీ తాసిల్దార్ జండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజయ్య, ప్రేమ్ కుమార్ బక్కయ్య సురేందర్, వెంకన్న, సంపత్ కుమార్, రవీందర్, సోమేశ్వర్, ప్రేమ్ కుమార్, రాజు రైటర్ తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్. షర్మిలను కలిసిన సంగాల యూర్మియా

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** వై ఎస్ ఆర్ తెలంగాణ



పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల చేపట్టిన మహా ప్రజా ప్రస్థానం పాదయాత్ర 2100 కిలోమీటర్లు మహబూబ్ నగర్ జిల్లాలో పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇంచార్జి సంగాల యిర్మీయా వై.ఎస్ షర్మిల ను కలిసి ఆమెతో పాటు నడిచారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను షర్మిల దృష్టి కి తీసుకెళ్లారు. అనంతరం తెలంగాణలో షర్మిలను ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యమని తెలిపారు.

# 'టీ అమ్ముకుంటూ' నిరసన తెలిపిన నిరుద్యోగ యువకులు

**ప్రధాని ప్రకటించిన రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?**

**యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిదురాల సురేష్ సంఘీభావం**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి ఆదేశానుసారం వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు అంబేద్కర్ సెంటర్లో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిదురాల సురేష్ టీ స్టాల్ నడుపుతూ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదరికాన్ని నిర్మూలించి విద్యావంతులు, నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడంలో విఫలం అయిందని అన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టు కోకపోవడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ లేకపోవడంలో నిరుద్యోగులలో ఉపాధి అవకాశాలు రాక ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్య యత్నాలు చేసుకున్నారని అన్నారు. మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పోరాటాలకు సంఘీభావంగా నిరసనను తెలియజేశారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని మాట తప్పిన ప్రధాని పుట్టినరోజు సెప్టెంబర్ 17 న జాతీయ యువజన కాంగ్రెస్ జాతీయ నిరుద్యోగ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గణేష్, ప్రకాష్, రాకేష్, గని, అశోక్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ను పరామర్శించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

**శామీర్ పేట సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** బిజెపి జాతీయ కార్యవర్గ



సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య ఇటీవల మరణించారు. ఈ రోజు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా శామీర్ పేటలోని ఈటల రాజేందర్ నివాసంలో మల్లయ్య చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మేస్త్రి వాతల సత్తయ్య మృతి

**భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నివాళులు**

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రం



నిడిగొండ గ్రామానికి చెందిన వాతల సత్తయ్య (50) మేస్త్రి పని చేసుకుంటూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలువగానే రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాచమల్ల కొమురయ్య మృతదేహానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించారు. లేబర్ కార్డుతో ప్రభుత్వ నుండి ఇన్సూరెన్స్ ఇప్పిస్తామని కొమురయ్య మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి, జిల్లా కార్యదర్శి గొడిశాల ఐలేష్, జిల్లా ప్రచార కార్యదర్శి బొమ్మెర యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రాచమల్ల ఎల్లేష్, రఘునాథ్ పల్లి మండలం కార్యదర్శి తూడి సమ్మయ్య, నిడిగొండ గ్రామ అధ్యక్షులు తిప్పారపు ప్రకాష్, నిడిగొండ గ్రామ ప్రధాన కార్యదర్శి తూడి ఓదెలు, మాజీ గ్రామ అధ్యక్షుడు మేకల యాదగిరి పాల్గొన్నారు.

# వడ్డించేవాడుంటే..అపర కుబేరులకేం కొదవ?

వడ్డించే వాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమిటి ? అన్న సామెత ఇప్పుడు మన దేశ కుబేరుల్లో ముందు వరసలో ఉన్న ఆదానీకి బాగా సరిపోతుంది. ఎందుకంటే ఆయన చేసే వ్యాపారం కన్నా..అందించే సహకారం వల్లనే ఈ స్థాయికి చేరారని చెప్పడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఆసియా కుబేరుడు గౌతమ్ అదానీ సంపదలో మరో మెట్టు ఎక్కడంలో ఆయన వెనక ఎవరున్నారు..ఎవరు సహకారం అందిస్తు న్నారో దేశంలోని సామాన్యులకు కూడా తెలుసు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్న గంగవరం పోర్టు, నెల్లూరులోని పోర్టులు అన్నీ ఆదానీ పరం అయ్యాయి. గంగవరం పోర్టుకోసం భూములు ఇచ్చి త్యాగం చేసిన జాలర్లు ఆగమయ్యారు. గంగవరం పోర్టుతో పాటు విశాఖ ఉక్కును కూడా మోడీ ప్రభుత్వం అప్పనంగా కార్పోరేట్లకు కట్టబెడుతూ వస్తోంది. ఇలా కట్టబెడితే ఎవరైనా ఆదానికి మించి ఆదాయం సంపాదించగలరు. ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగలరు. ఈ కరాణంగానే ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో ఆదానీ రెండో స్థానానికి ఎగబాకారు. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్ల జాబితా ప్రకారం.. వ్యక్తిగత సంపద 15,570 కోట్ల డాలర్లకు పెరగడంతో అదానీ రెండో స్థానంలో నిలిచారు. అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్, లూయీ విట్టన్ అధిపతి బెర్నార్డ్ అర్నోను సైతం వెనక్కి నెట్టి ఈ స్థానానికి చేరుకున్నారు. టెస్లా కార్ల కంపెనీ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ 27,350 కోట్ల డాలర్ల ఆస్తితో ప్రపంచ నం.1గా కొనసాగుతున్నారు. నిజానికి ప్రపంచంలో ఉన్న కుబేరులంతా కష్టపడి నీతిమంతంగా సంపాదించి, అందులో దేశం కోసం కొంత వెచ్చించి కుబేరుల వుతున్నారు. కానీ ఆదానీ, అంబానీలాంటి వారు భారత ప్రజల శ్రమశక్తిని తమ ఖాతాల్లో వేసుకుంటూ కుబేరులవుతున్నారు. ఇలాంటి వారికి మన ప్రధాని మోడీ లాంటి వారి సహకారం పుష్కలంగా ఉండడం కూడా కలసి వస్తోంది. ఇకపోతే భారత్‌లో రెండో అతిపెద్ద ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ 9,160 కోట్ల డాలర్ల నెట్‌వర్త్‌తో ప్రపంచ ర్యాకింగ్స్‌లో 8వ స్థానంలో ఉన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు గౌతమ్ అదానీ సంపద 7,240 కోట్ల డాలర్లు పుంజుకుంది. ఈ ఏడాదిలో అత్యధిక సంపద వృద్ధి నమోదు చేసుకున్న ప్రపంచ కుబేరుల్లో అదానీ దే అగ్రస్థానం. అంతేకాదు, ఈ ఏడాది సంపదను మరింత పెంచుకోగలిగిన ప్రపంచ టాప్ టెన్ కుబేరుల్లో అదానీ, అంబానీ లు భారతీయులే కావడం విశేషం. ఇకపోతే మోడీ ప్రధాని అయ్యాక ఈ ఇద్దరికి గతంలో ఎప్పుడూ లభించనంత ప్రోత్సాహం దక్కుతోంది. పెట్రోల్‌పై రూపాయి తగ్గించడానికి, గ్యాస్‌పై రూపాయి తగ్గించ డానికి, జిఎస్టీ వవడ్డింపులను కొంతయినా తగ్గించడనాకి ఏ మాత్రం సాహసించని మోడీ ఇలాంటి కుబేరుల కోసం మాత్రం ఎంతైనా చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఉచిత పథకాల వలన మనదేశం కూడా శ్రీలంక మాదిరి అవుతుందంటూ అనేక మంది గుండెలు బాదుకుంటున్నారు. నిజానికి అలా ఎందుక య్యిందో ఎవరూ వివరించడం లేదు. శ్రీలంక దెబ్బతినడానికి అసలు కారణం ఏమంటే ధనికులు, కార్పొ రేట్లకు పన్నులు తగ్గించటం మాత్రమే. ఈ విషయాన్ని ప్రచారం చేయకుండా కేవలం ఉచితాలపై మనదేశం లో అతిగా



ప్రచారం చేస్తున్నారు. అలాగని ఉచితాలు ఇవ్వాలని ఎవ్వరూ అనడం లేదు. ఎన్నికల తరుణంలో ఓటర్లకు ఉచితాలను అందిస్తామని వాగ్దానాలు చేయకుండా చూసేందుకు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శక సూత్రాలను జారీ చేయాలని బిజెపి నేత, లాయర్ అశ్వనీ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో ఒక పిటీషన్ దాఖలు చేయడం వెనక మోడీ ఉన్నారని అనుమానించాల్సిందే. ఎందుకంటే కార్పోరేట్లకు ఇచ్చే తాయిలాల్లో ఒక్క శాతం కూడా ఉచితాలకు ఖర్చు కావడం లేదు. దీనిని ఎవరు కూడా చర్చించడం లేదు.. నిజానికి కార్పొ రేట్లకు ఉచితాలు ఇవ్వడం, రుణాలు మాఫీ చేయడం, పన్నులు రద్దు చేయడం కూడా లంచంగానే భావించాలి. సామాన్యులకు చేయని సాయం కార్పోరేట్ గద్దలకు దోచిపెట్టడం ఎంతవరకు సమంజసం.

గతంలో కాంగ్రెస్ పాలకులు అనుసరించిన కార్పోరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు జరుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ కారణంగా సామాన్యులు ఇక్కట్ల పాలవుతున్నారు. అందుకే వారు ప్రపంచ కుబేరులగా జాబితాలో చోటు చేసుకుంటున్నారు. సంపదను దేశ అభివృద్ధికి వినియోగించి ఉంటే ప్రజలకు ఉచితాలు పంచాల్సిన అవసరంలేదు. అలాగే కార్పోరేట్లకు ఇచ్చే రాయితీలు అడ్డుకుంటే ధరలతో ప్రజలు భారం మోయాల్సిన అవసరం రాదు. ఉచితాలు అనుచితాలు, సంస్కరణలు, నూతన విధానాలతో నిమిత్తం లేకుండా పాలన సాగిస్తే భారత ఆర్థిక వ్యవస్థ బలపడేది. ఎక్సైజ్, కార్పొరేట్, వ్యక్తిగత పన్ను రాయితీల వలన ప్రభుత్వం కోల్పోయిన రాబడి లక్షా 95 వేల కోట్ల రూపాయలు. తరువాత అది ఏటేటా పెరుగుతూ నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన 2014 -15లో ఐదు లక్షల 54 వేల కోట్లకు చేరింది. వీటిలో రాష్ట్రాలు ఇచ్చిన భూమి, విద్యుత్, అమ్మకపు పన్ను, ఇతర రాయితీలు లేవు. అవి కూడా వేలు, లక్షల కోట్లలోనే ఉంటాయి. అంటే ఇంత పెద్ద మొత్తాలను ప్రోత్సాహకాల పేరుతో కేంద్రం అప్పనంగా కార్పొరేట్ల కు అప్పగిస్తోంది. ఆ మొత్తం ఖజానాకు చేరివుంటే ప్రజల సంక్షేమానికి లేదా పెట్టుబడుల ద్వారా దేశ సంపదల వృద్ధికి తోడ్పడేది. అందుకే ఆదానీ లాంటి వారు అప్పనంగా ప్రభుత్వ సొమ్ముతో లక్షల కోట్లు వెనకేసు కుంటున్నారు. తమ ప్రభుత్వం వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు ఇస్తున్న ప్రోత్సాహం అని గొప్పలు చెప్పుకొనేందుకు, ఇంతేసి మొత్తాలను ఇస్తున్నాం రండి అని విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా ప్రకటనలు చేసుకుంది. కొందరి సంపద పెరిగితే ఏడుపు ఎందుకని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. సంపాదించటం చేతకాక అంటారు మరికొందరు. అయితే దేశంలో పేదల పరిస్థితి నానాటికీ దిగజారుతున్నది. కొనుగోలు శక్తి నశిస్తోంది. ధరల పెరుగుదలకు దారి తీసిన కారణాల్లో ప్రధానమైనదిగా చమురుపై సెస్‌ల పెంపుదల ఒకటి. జనానికి ఉపశమనం కలిగించటం కంటే జిఎస్టీల పేరుతో దండు కోవడం ఎంతవరకు సబబు. ఆదానీ, అంబానీ లాంటి వారికి చేస్తున్న ప్రయోజనాలు, పేదలకు దక్కిన వ్యవహారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి తారతమ్యాలపై చర్చించకుండా ఉంటే ఒకరిద్దరు మాత్రమే ఎప్పటికీ ధనవంతులుగా కొనసాగుతారు.

ప్రజాస్వామ్యంలో పాలకుల అవినీతి ప్రత్యక్షంగా అయినా పరోక్షంగా అయినా ఎండగట్టాల్సిందే. లేకుంటే దేశ ప్రజలు మూల్యం చెల్లంచించుకోక తప్పదు.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పరిమళించిన మానవత్వం

ముంబయి నగరములో నారాయణ అనే పేరు మోసిన వజ్రాల వ్యాపారి ఉండే వాడు. కోటికి పడగలెత్తిన డబ్బు సంపాదన పై మోజు తీరలేదు. అతనికి సంతానం లేక తిరగని గుళ్ళు గోపురాలు చేయని తీర్థ యాత్రలు ప్రవేశించని హాస్పిటల్ లేవు. ఏభై పై బడుతున్న సమయములో తను ఒక బిడ్డకు తండ్రి కాబోతున్నదన్న వార్త భార్య చెప్పగానే,





అతని ఆనందానికి అవధులు లేవు. లంకంత కొంపలో పనిచేసే మనషులలో గుస గుసలు మొదలైనాయి.

ప్రతి రోజు అతనికి వసంత రుతువుగా అగుపించేది. ఆ వార్త మదిని పులకింప చేసేది. ఆయన ఎదిరి చూసిన రోజు రానే వచ్చింది పండంటి బాబు కు జన్మ నిచ్చాదు. తన బార్య పద్మ కళ్ళలో సంతోషం కలువల పువ్వులా వికసించింది. అల్లారుముద్దుగా కంటికి రెప్పలా చూసుకొంటూ ఉండేవారు. తన బిడ్డ ప్రపంచానికే ఆదర్శ పురుషుడు కావాలని . ఎవరు చేయలేని పనులు భిన్నముగా చేసి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని మనసారా కోరుకునేవాడు. తోటి వారికి సహాయం చేయడములో అతను ఎన్నడూ వెనుకంజ వేయలేదు. సామాజిక కార్యక్రమాలు చేపట్టిన కూడా తను మానవాళికి ఇంకా ఎంతో చేసేది ఉందని ఆరాట పడే వాడు. తాను చేసే పనులు అజరామముగా నిలిచి పోవాలనే సంకల్పముతో కొడుకు కు అవినాష్ అని నామకరణం చేసాడు. తన వ్యాపారానికి సహకరించిన సహధర్మచారిణి పద్మ తన అభిప్రాయం తో ఎన్నడూ విభేదించేది కాదు. గృహిణిగా మంచి పేరుతెచ్చుకున్న ది. గర్వం అహంకారం ఏనాడూ ఆమెలో తొంగి చూడలేదు. అవినాష్ తోట కూరల గా ఎదుగు తుండడం చూసి ఎంతో మురిసి పోయేది.

పువ్వు పుట్టగానే పరిళిస్తుంది అన్నది అవినాష్ విషయములో అంతే జరిగింది. బిన్నముగ ఆలోచించే విధానం ప్రశ్నించే తత్వం ఎదుటి వారిని ఆశ్చర్యచకితులను చేసేది. ఆటలలో పాటలలో తనదే పై చేయి. వయసు కు మించిన వేసిన ప్రశ్నలు టీచర్స్ కు సవాలు గా నిలిచే వి. పిన్న వయసులోనే లౌక్యం జీర్ణించుకున్నాడు. అంగవికలాంగులను, గుడ్డి వాళ్లను చూసి వారిని చేరదీసి ప్రేమగా మాట్లాడి వారికి కావాల్సిన సహాయం చేసేవాడు. ప్రకృతి ప్రేమికుడు పర్వతాలు అడవులు ఆకాశం చూసుకుంటూ ఒంటరిగా గడిపేవాడు. తన తండ్రి కోరుకున్నట్లు తనకు ఉద్యోగం చేయాలని డబ్బు సంపాదించాలని అసలే లేదు. తండ్రి అభీష్టం మేర వ్యాపారములో భాగస్వామ్యం అయినా దృష్టి మొత్తం సామాజిక సేవ పైనే ఉండేది. ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన శాస్త్రవేత్తల యొక్క జీవిత చరిత్రలను చదివి జీర్ణించుకున్నాడు. వారు కనుగొన్న సిద్ధాంతాలు అతని పై ఎంతో ప్రభావం చూపినాయి ఉద్యోగాన్ని తిరస్కరించి సమాజ సేవలు చేయుటకు నడుం బిగించినాడు. తండ్రి నారాయణ, అవినాష్‌కు పెళ్లి చేయుటకు నిర్ణయించాడు. అందుకు అవినాష్ సున్నితముగా తిరస్కరించాడు. ఎందుకని అడుగగా. "తాను గిరిజన గ్రామం దత్తత తీసుకొని అన్ని కోణాలలో అభివృద్ధి చేసిన తర్వాత ఒక కదు బీద అమ్మాయిని పెళ్లి చేసుకొని ఆదర్శముగా ఉంటానని అన్నాడు. "కొడుకు మాట కాదనలేకపోయాడు. అనుకున్నట్లు గానే అదిలాబాద్ జిల్లాలోని గొండ్వ గ్రామాన్ని దత్త త తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినాడు. రవాణా సౌకర్యాలు లేక నడిచే దారిలోనే ప్రసూతి కావడం, ఆలస్యం గా పట్టణ కేంద్రాలు రావడం వలన చికిత్స అందక ముందే ప్రాణాలు కోల్పోవడం, ఉపాధి లేక పస్తులుం డడం దృశ్యాలు చూసి మనసు కలచి వేసింది. వాగులపై వంతెన నిర్మాణాలు, వీధి వీధి నుండి ప్రధాన రహదారికి విశాల మైన సిమెంట్ రొడ్డులు వేయించడములో విజయం సాధించి నాడు. అవినాష్ సామాజిక సేవలు దిన పత్రికల లో చదివిన తన తోటి విద్యార్థిని, సరోజ తన ఉద్యోగానికి రాజీనామా చేసి తను ఎంత గానో ప్రేమించిన అవినాష్ కలసి జీవిత భాగస్వామి అయి సామాజిక సేవ కు అంకితం కావాలని నిర్ణయించుకొని అవినాష్ చెంతన చేరిపోయింది "యువ చైతన్యం సంఘం" స్థాపించి స్వంత డబ్బులతో కార్యాలయం నిర్మించి, ఊరి యువతను చైతన్య పరచినాడు. దానిలో సరోజ కీలక పాత్ర వహించింది. క్రమేణా మూఢ నమ్మకాలు కనుమరుగు అయినాయి. అక్షరాస్యత పెరిగింది. ,ఆదర్శగ్రామం గా తీర్చి దిద్దబడినది. ఆ ఊరి సర్పంచ్ గా ఏకగ్రీవంగ ఎన్నిక అయి, అందరికీ స్ఫూర్తి గా నిలిచినాడు. ఇంతలోనే చేదు వార్త తన చెవికి సోకింది. కరోనా మహమ్మరి తల్లిదండ్రులను అనంత లోకాలకు తీసు కెళ్ళింది అన్న విషయం జీర్ణించుకోలేక పోయాడు. సరోజ ఓదార్చి ధైర్యం చెప్పింది. కొంతకాలానికి మామూలు మనిషి అయిన తర్వాత యువ చైతన్య సంఘం స్ఫూర్తితో సరోజను పెళ్లి చేసుకొని ఆదర్శ దంపతులు అయినారు

అవినాష్ పేరు సార్థకం చేసుకొన్నాడు. ఆదర్శ సర్పంచ్ గా రాష్ట్రపతి అవార్డ్ పొంది సన్మానించబడినాడు. తల్లిదండ్రులు కూడబెట్టిన ధనం నిరుపేదలకు దానం చేసి మానవతా వాది అనిపించుకున్నాడు.

- పూసాల సత్యనారాయణ
హైదరాబాద్
9000792400

## త్యాగానికి ప్రతిరూపం బత్తిని మొగిలయ్య

### తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా...

**బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరుగల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు.**



బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగిలయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగిలయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్యసమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కుతూ వ్యవసాయం చేసేవారు.

గౌడ్‌ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఉండేది.

స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీయాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవకుండా చేసే సాహసోపేత కార్యక్రమమే. వరంగల్ కోటలో దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగర బోయిన మల్లయ్య, నరిమెట్ల రామస్వామి, వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్యక్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించేవారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలం దరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశాలిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు.

11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి, కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్దలంతా జై కొట్టారు.

అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయా యులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వర్యంలో, జెండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్ళారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌండ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్కడానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చవ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చవ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శనిగారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరినట్లుగా చెదిరిపోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్యపై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్ప డ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని తరిమివేశాడు, కానీ మూడవ సారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు. మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మొహిత్ మిల్ ఎదురేగి, హంతకుడైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు.జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మరణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.




-ఆర్కె సంగనభట్ల
9440595494

## సరిహద్దుల్లో కన్నడభాషాప్రభావం మరీ ఎక్కువ

తెలుగు, కన్నడ భాషల సంబంధాలు ఈనాటివి కావు.

కన్నడమూ ద్రావిడ భాషే.నిజామాబాద్, పాలమూరు వంటి సరిహద్దుల్లో కన్నడభాషాప్రభావం మరీ ఎక్కువ చిన్నప్పుడు మేము కరీంనగర్ లో బడిని సోపాల అనేటోల్లం.కొందరు సోప అనేవాళ్ళు. నిజామాబాద్‌ల సాల్లె అనేటోల్లు.కొందరు ఇస్కూలు అనేవాళ్ళు. సాల్లె అనేది ఓ రకంగా మన పాఠశాల వంటిది. కన్నడంలో అది శాలె.ఈ నిజామాబాద్ లోనే బిడ్డను బిడ్డె అనీ, పిట్టను పిట్టె అనీ పలికేవాళ్ళు.కన్నడ ప్రభావంతోనే కావచ్చును, బిడ్డెలోని చివరి'ఎ'.ఇంకా "ఆగు..ఆగుఆపు.. ఆపు" అనే అర్థంల "సైసు,సస్సు,తస్సు"అంటున్నారు. " కన్ను మలిగింది"..మరో ఉదాహరణ.కన్నడలో మలగలు హోగువుదు..అంటే పడుకోవటం.మన మలుగుడు, వాళ్ళ మలగువుదు..ఒకటేనేమో! ఇది కరీంనగర్ లోనూ వుంది."అన్నం బెట్టాలకు బెట్టాలు తింటున్నడు'లోని బెట్టాలు,కన్నడ బెట్టలు..గుట్టలు. అనుదినం, ప్రతిరోజూ అనే అర్థంలో "నిత్తె" అంటారు. అంటే అనునిత్యం.ఈ నిత్తెలో 'ము'..ప్రత్యయ లోపం అచ్చం కన్నడలో లాగే జరిగింది. పైగా చివరి' ఎ'కూడ కన్నడ అసరే!పిల్లల్ని "చిక్కతల్లీ"..అనీ పిలుస్తుఃటాం ముద్దుగ.చిక్క అంటెచిన్న అని.అభ్యాసం కూసువిద్య అనే సామెత లోని కూసు(చిన్న పిల్ల/డు)కన్నడమే.

బెక్కన బెంగటిల్లిందు..లోని బెక్కు(పిల్లి)కన్నడమేనా? బృహస్పతి/గురువారం..రెండు భాషల్లో "బెస్త"వారం గా వున్నా,కన్నడ కిట్టెల్ నిఘంటువు కు ఎక్కింది.మరి ఇక్కడో?ఇంకా "బట్టలు మలె పడ్డయి"లోని మలె.... మైలనో,మలె(గుట్ట)నో నిర్ణయం కాలే.మల్లెశాల/మన




సాలల లోని మల్లె అఃటే మలిగే(పడుకునే)అనో లేక మన అంటే మనె(ఇల్లు)అనో నిర్ధారణ కాలా.

చివరికి కన్నడ వాక్యాలు కొన్ని:

గాంధీ మనెతనదవరు బనియా జాతియవరు.

అవరు మొదలిగె కిరాణి అంగడి వ్యాపారిగళెందు

కాణుత్తదె.ఆదరె నమ్మ తాత నింద మూరు తలెమారి

నవరు కథియావాడదబేరెబేరె సంస్థానగళల్లిదివానరు

ఆగిద్దరు.

గాంధీ ఇంటివారు బనియా జాతివారు.

వారు మొదట కిరాణా దుకాణ వ్యాపారులు అని కనిపిస్తున్నది.ఐనా మా తాత నుండి మూడు తరాల వారు కథియావాడు వేరు వేరుసంస్థానాల్లో మంత్రులు అయి వున్నారు.

డా. నలిమెల భాస్కర్,
12-08-2022

## పండగ ఏదైనా తీన్మార్ ఉండాల్సిందే

### దప్పు కళాకారులకు పెరుగుతున్న ఆదరణ - పొట్టకూటి కోసం పట్నాలకు వస్తున్న దరువుకారులు

హైదరాబాద్,సెప్టెంబర్17: వారు దరువేసి దప్పుపై తీన్మార్ వాయిస్తే.. ఒళ్లు పూనకం వచ్చినట్టు ఊగిపోవాల్సిందే... వారి దప్పు మోగిస్తే... ఎదురుగా ఉన్న ప్రతి మనిషి నాట్యం చేయాల్సిందే.... గ్రామీణ దప్పు కళాకారుల ప్రతిభ ఇప్పుడు పట్టణాలకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు ఎక్కడికి వెళ్లినా వారు తమకు ఉపాధి దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ దప్పు కళాకారులకు వివిధ సందర్భాల్లో పట్టణాలకు వచ్చి తమ సత్తా చాటుతున్నారు. దీంతో వారి ఉపాధికి ఢోకా లేకుండా పోయింది. కార్యక్రమం లేదా పండగ లేదా జాతరేదైనా ఇప్పుడు వారు ముందుంటున్నారు. బోనాల జాతర, వినాయక నిమజ్జనం, దసరా ఉత్సవాలు ఇలా వివిధ రకాల పండుగలకు సంబంధించి గ్రామీణ దప్పు కళాకారులు బాగా ప్రాచుర్యం పొందారు. ఇటీవల వీరంతా గణనాథుల నిమజ్జనంలో భాగంగా జంటనగరాలతో పాటు పట్టణాల్లో సత్తా చాటారు. ఇలా దప్పు కళాకారులు గ్రామాల నుంచి బతుకు దెరువును వెతుక్కుంటూ పట్టణాలు, నగరాలకు తరలి వచ్చారు. నగరంలోని బ్యాండ్ వాయించే కళాకారులు ఎక్కువ మొత్తంలో పైకాన్ని వసూలు చేయడంతో ఉత్సవ నిర్వాహకుల దృష్టి గ్రామీణ కళాకారులపై పడింది. గ్రామీణ కళాకారులైతే తక్కువకు వస్తారని నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు గ్రామీణ కళాకారుల వద్దకు వస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలైన మెదక్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తీన్మార్ వాయించే దప్పుల కళాకారులు వస్తున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా వివిధ జిల్లాల నుంచి బృందాలుగా ఏర్పడి వందలాది



మంది వచ్చి సికింద్రాబాద్‌లోని జింఖానా పరేడ్ మైదానం గోడ పక్కన సేద తీరుతూ ఉపాధిని వెతుక్కుంటున్నారు. దప్పులు దరువేసి నాలుగు రూపాయలు సంపాదించవచ్చనే ఆశతో పని కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది రూపాయల చార్జీలు పెట్టుకొని కళాకారులు కడుపు చేతబట్టుకొని ఎంతో ఆశతో నగరానికి వచ్చారు. ఈ తరుణంలో గ్రామీణ కళాకారులేగా అని చిన్న చూపు చూస్తూ వారి వద్దకు వచ్చి ఇష్టారాజ్యంగా కళాకారులకు ఒక్కరికి రూ.200 నుంచి రూ.500ల వరకు బేరమాడుతున్నారు. ఒక వేళ బేరం కుదిరినా.. పని పూర్తయ్యాక ఇస్తామన్న పైకం ఇవ్వకుండా ఉడాయిస్తున్నారు. కొందరు మాత్రమే ఆదరిస్తున్నారు.

# విచ్చిన్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేకత ఉందని, ఆనాడు హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యిందన్నారు. జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల కలెక్టరేట్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశంలో ప్రతిఘాతక శక్తులు రెచ్చిపోతున్నాయని.. మతతత్వ శక్తులు తెలంగాణలో అశాంతిని సృష్టించేందుకు కుట్ర చేస్తున్నాయని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. చిల్లర రాజకీయాలతో తెలంగాణ చరిత్రను వక్రీకరించి, మలినం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే.. సెప్టెంబర్ 17 సందర్భాన్ని కూడా వక్రీకరిస్తున్నారని వాఖ్యానించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు మంటలు రగిలిస్తున్నాయని.. ఈ నేల శాంతి, సౌభాగ్యాలతో ఉండాలే తప్ప.. అశాంతి, అలజడులతో కాదన్నారు. మతోన్మాద శక్తుల నుంచి మరోసారి జాగ్రత్త పడాల్సిన అవసరముందని మంత్రి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. స్వరాష్ట్ర ఏర్పడ్డ ఎనిమిదేండ్ల లోనే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా, సఫల రాష్ట్రంగా తీరిదిద్దామని కేటీఆర్ తెలిపారు. నాటికి నేటికీ తెలంగాణలో వచ్చిన మార్పులకు దేశం మొత్తం మనవైపే చూస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సహా ఎన్నో అనితరమైన పనులను సుసాధ్యం చేశామని, రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి,సంక్షేమంలో ముందంజలో నిలిపామని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనదక్షత, సమర్ధ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. 1947 సెప్టెంబర్ 17న భారత్‌లో హైదరాబాద్ విలీనమైందన్నారు. కొమురం భీం, దొడ్డి కొమురయ్య సాహసాలు మరువలేనివన్నారు. ఎందరో మహానుభావులు సామాజిక చైతన్యాన్ని రగిలించి నట్టు చెప్పారు. తెలంగాణ సమాజం రాచరిక వ్యవస్థ నుంచి.. ప్రజాస్వామిక స్వేచ్ఛవైపు పయనించిందని కేటీఆర్ తెలిపారు. ఆనాటి ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పేరిట.. హైదరాబాద్ రాష్ట్రాన్ని బలవంతంగా ఏపీలో కలిపారని వ్యాఖ్యానించారు. ఏపీలో విలీనంపై హైదరాబాద్ ప్రజలు అప్పుడే ఆందోళన చెందారన్నారు. తెలంగాణ ప్రజలను ఏకం చేసి 14 ఏండ్లు సీఎం కేసీఆర్ పోరాటం



చేశారనీ గుర్తుచేశారు. సుదీర్ఘ పోరాటం తర్వాత మళ్లీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. ఇప్పుడు దేశానికే టార్చ్ బేరర్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ జాతీయ స్థాయికంటే ముందుందన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నేడు తెలంగాణ ఎదిగిందన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రసంగం పూర్తయిన అనంతరం మంత్రి కేటీఆర్ స్వాతంత్య్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. వేదిక వద్దకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న సమర యోధుల చెంతకు మంత్రి వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో న్యాక్ ద్వారా 30 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు మంత్రి కేటీఆర్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఆనాటి ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆదివాసి యోధుడు కుమురంభీం, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటి పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణరెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీరవనిత చాకలి ఐలమ్మ వంటి ప్రజానేతల త్యాగాలను స్మరించుకొందామని కేటీఆర్ గుర్తు చేశారు.తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి,ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియొద్దీన్, షోయెబుల్లాఖాన్ వంటి సాహితీ మూర్తులకు ఘన నివాళు లు అర్పిద్దామని అన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబుతో కలిసి సన్మానించారు. దేశానికి కావల్సింది విభజన రాజకీయాలు కాదని సూచించారు. దేశానికి నిర్ణయాత్మక విధానాలు కావాలన్నారు. నాలుగు దశలుగా తెలంగాణ ఉద్యమం జరిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇడ్లి సాంబార్ గో బ్యాక్, సాయుధ పోరాటం, తొలి దఫా ఉద్యమం, కేసీఆర్ హయాంలో మరోసారి ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. కాగా పోరాట చరిత్రను కొందరు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. మత పిచ్చి మంటల కోసం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పచ్చని పంటలతో తెలంగాణ ముందుకు వెళ్తోందని, విద్వేష కర కుట్రలను తిప్పికొట్టాలని తెలిపారు. మనది వసుధైక కుటుంబమని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాకారం అయ్యాక ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఎనిమిదేళ్లలో తెలంగాణ జీవన ముఖచిత్రం ఎంతగానో మారిపోయిందని కేటిఆర్ తెలిపారు. పచ్చని పొలాలతో, చక్కని మౌలిక వసతులతో శాంతికి నెలవుగా తెలంగాణ అలరారుతున్నది. సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తూ రాష్ట్రం ప్రగతిబాటలో పయని స్తున్నది. ఈ తరుణంలో మతతత్వ శక్తులు తెలంగాణ సమాజాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ పరిణామాలను గమనిస్తూ అప్రమత్తంగా ముందడుగు వేయాలని సూచించారు. కలెక్టర్, ఎస్పీ తదిరులు పాల్గొన్నారు.

## చుక్కా రామయ్యను సన్మానించిన ఎర్రబెల్లి

### ఇంటికి వెళ్లి ఆరోగ్యంపై ఆరా తీసిన మంత్రి

హైదరాబాద్,సెప్టెంబర్17: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్సీ, ఐఐటీ చుక్కా రామయ్యను రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా సత్కరించారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి శనివారం చుక్కా రామయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు ఆయనకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆనాటి పోరాట స్మృతులను నెమరు వేసుకుంటూ, ఆనాటి అమరుల త్యాగాలను కీర్తిస్తూ, విలీన దినోత్సవాన్ని తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకలు, ప్రభుత్వం తరఫున సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న మూడు రోజుల వేడుకలు, ఏడాది పాటు నిర్వహించే ఇతర కార్యక్రమాలను మంత్రి రామయ్యకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లిని చుక్కా రామయ్య అభినందించారు. గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వయోభారంతో కూడిన అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్యను జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా చుక్కా రామయ్యను మంత్రి ఘనంగా సత్కరించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### జెండా ఎగురేసిన ఎమ్మెల్సీజీవన్‌రెడ్డి

### కెసిఆర్ నిరంకుశ పాలన సాగిస్తున్నారని విమర్శలు

జగిత్యాల,సెప్టెంబర్17: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జీవన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ పేరుతో పిలిచినా సెప్టెంబర్ 17 అనేది నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని స్పష్టం చేశారు. నిజాం పాలనలో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని తెలిపారు. తనకు ఎదురు తిరిగిన వారిని నిజాం రాజు క్రూరంగా హింసించి చంపారన్నారు. నిర్మల్‌లో తనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన 1000 మందిని మర్రి చెట్టుకు ఉరి తీసి చంపించారని తెలిపారు. ఆనాటి ప్రధాని నెహ్రూ ఆదేశాలతో సర్దార్ పటేల్ సైనిక చర్యలకు దిగి హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేశారని గుర్తు చేశారు. అప్పటి కాంగ్రెస్ నేతలు స్వామి రామానంద తీర్థ, కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. అలాగే రాంజీ గోండు, కొమురం భీమ్, రావి నారాయణ రెడ్డి, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి నాయకులు నిజాం పాలనను అంతం చేసేందుకు కృషి చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముల్కీ రూల్స్ అమలు చేయాలని అప్పటి కాంగ్రెస్ నేతలు అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు. సెప్టెంబర్ 17 అనేది రాష్ట్ర చరిత్రలో గొప్ప రోజని, అలాంటి రోజుకు కొన్ని పార్టీలు మతం రంగు పులుముతున్నాయని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యిందని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు కేసీఆర్ విద్యను దూరం చేస్తున్నారన్న జీవన్ రెడ్డి... ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతివ్వడం అందుకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం అని జీవన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

## బాండ్ అగ్రిమెంట్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### ఓయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన..ర్యాలీ

హైదరాబాద్,సెప్టెంబర్17: ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు వర్సిటీ అధికారులు విధించిన బాండ్ అగ్రిమెంట్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆందోళనబాట పట్టారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి ర్యాలీగా బయలుదేరి లేడీస్ హాస్టల్ సమీపంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. బాండ్ అగ్రిమెంట్ ను వెంటనే రద్దు చేయాలని, లేదంటే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వర్సిటీలో సమస్యలకు కారణం అవుతున్న వీసీని వెంటనే రీ కాల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ . పరుశు రాం , కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తుంటే మరోవైపు ఓయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగ భద్రతకు భంగం కలిగేలా బాండ్ అగ్రిమెంట్ ఇవ్వాలని ఓయూ వీసీ నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు. గత 25 ఏళ్లుగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న తమకు ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడు కూడా బాండ్ అగ్రిమెంట్ ప్రతిపాదన చూడ లేదన్నారు. ఏ యూనివర్సిటీలో లేనివిధంగా ఓయూలో మాత్రమే ప్రవేశపెట్టడం బాధాకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలను ఊడగొట్టాలనే వీసీ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. బాండ్ అగ్రిమెంట్‌లో ఉన్న అంశాలు చాలా ఆందోళన కరంగా ఉన్నాయని, తమను ఎప్పుడు తొలగించినా అభ్యంతరం చెప్పబోమని ఎలా సంతకం చేసి ఇస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలలో కోత , ఇంక్రిమెంట్ల నిలుపుదల వంటి అంశాలు ఉన్న ఈ బాండ్ పేపర్తో తమ ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడుతుంది కాబట్టి తామంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్, డాక్టర్ కవిత, డాక్టర్ తిరుపతి, డాక్టర్ విజయ, డాక్టర్ వినీత పాండే, జితేందర్ రెడ్డి, ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరులకు కెసిఆర్ అగౌరవం

### కవిత ట్వీట్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

నిజామాబాద్,సెప్టెంబర్17: తెలంగాణ అమరవీరులను సీఎం కేసీఆర్ అగౌరవపరిచాడని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. విమోచన దినోత్సవంపై ఎమ్మెల్సీ కవిత చేసిన ట్వీట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని గతంలో కవిత, కేటీఆర్ డిమాండ్ చేసిన విషయాన్ని అర్వింద్ గుర్తు చేశారు. ఈ విషయంలో కేసీఆర్ కుటుంబ తీరు దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు చేయాల్సినవన్నీ చేస్తామని అర్వింద్ స్పష్టం చేశారు. కేంద్రం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడంపై తెలంగాణ సమాజం హర్షిస్తోందని చెప్పారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవమే తప్ప జాతీయ సమైక్యతా దినోత్సవం ఏ మాత్రం కాదని అర్వింద్ తేల్చి చెప్పారు. తెలంగాణలో ఆధికారంలోకి రావటానికి ఏం చేయాలో అన్నీ చేస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...విమోచన దినోత్సవంపై ఎమ్మెల్సీ కవిత ట్వీట్స్‌ను ఎంపీ ఖండించారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని గతంలో కవిత కేటీఆర్‌లు లక్ష సార్లు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. విమోచన దినోత్సవంపై కేసీఆర్ కుటుంబం తీరు దురదృష్ట కరమని అన్నారు. విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహించటంపై తెలంగాణ సమాజం హర్షిస్తోందని తెలిపారు.

## ఇన్నాళ్లూ సెప్టెంబర్ 17 గుర్తుకు రాలేదా..?

### కెసిఆర్ తీరును తప్పుపట్టిన కోదండరామ్



హైదరాబాద్,సెప్టెంబర్17: సెప్టెంబర్ 17ను ఇన్నాళ్లు అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్‌కు గుర్తుకు రాలేదా అని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రజాస్వామిక స్ఫూర్తి అవలంబించాలని చెప్పారు. బీజేపీ నేతలు ఢిల్లీ నుంచి వచ్చి ఇక్కడ పెత్తనం చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో కోదండ రామ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను గుర్తించామని చెప్పారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతోనే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందన్నారు. భూస్వామ్య వ్యవస్థను అంతమొందించడంలో సోషలిష్టులు, కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారని కోదండరామ్ తెలిపారు.

## రాహుల్ యాత్రతో బిజెపిలో గుబులు

### దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతాం

### ఎన్ఎస్‌యుఐ పోస్టర్‌ను ఆవిష్కరించిన రేవంత్

### మునుగోడులో ఇంటింటి ప్రచారంతో సాగుతామని వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్17: దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్ప డానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్నారని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ యాత్రతో బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ కీలక పాత్ర పోషించిందన్నారు. ఎందరో మహనీయులు తమ విరోచిత పోరాటంతో భూస్వాములను, పెత్తందా రును దిగంతాలకు తరిమారని చెప్పారు. రాజకీయాలంటే కొనుగోలు, అమ్మకాలుగా మారాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్, బీజేపీలు డబ్బుతో రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్ఎస్‌యూఐ రూపొందించిన ప్రజాస్వామ్య పరిరక్షణకై పాదాభివందనం పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ నడుం బిగించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థి నేతలతో దండుకట్టి మునుగోడు ప్రజల వద్దకి పంపుతున్నామన్నారు. మా వద్ద సొమ్ము లేదు, అమ్ముడు పోయే వాళ్ళం కాదని ప్రజలకు వారు వివరిస్తారని తెలిపారు. లక్షమంది ఓటర్ల కాళ్ళు మొక్కి ప్రజా స్వామ్యాన్ని రక్షించాలని వేడుకుంటారని చెప్పారు. ఈ ప్రోగ్రాం ద్వారా మోడీ , కేసీఆర్ దిమ్మ తిరగాల్సిందేనన్నారు. నెహ్రూ నుండి రాహుల్ వరకు ఐదు తరాలు దేశం కోసం పనిచేస్తున్నారని..దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగాలు చేశారని వ్యాఖ్యానించారు. ప్రశ్నించే గొంతుకు ఓటు వేయాలని మునుగోడులో కోరుతామన్నారు

## నేషన్ ఫస్ట్ అన్నదే మోడీ నినాదం

### మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి రక్తదానం

### మోడీతోనే దేశంలో పేదలకు లబ్ధి చేకూరుతోంది:నిర్మల




న్యూఢిల్లీ,సెప్టెంబర్17: దేశంకన్నా ప్రధాని మోడీకి ఏదీ ఎక్కువ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని సేవతో జరుపుకుంటు న్నామని అన్నారు. నేషన్ ఫస్ట్‌అన్న విధానంతో మోదీ పనిచేస్తారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆయనకు దేశం కంటే ఏదీ ఎక్కువ కాదని, అలాంటి వ్యక్తి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు న్నానని నిర్మలా సీతారామన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.అందులో భాగంగా ప్రతీ బీజేపీ కార్యకర్త రక్తదానం చేయడమో, టీబీ రోగిని దత్తత తీసుకోవడమో చేస్తున్నామని తెలిపారు. మోడీ దేశంలోని ప్రతి ఒక్కరి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి పేదవాడిని జన్‌ధన్ ఖాతాలతో బ్యాంకుల దగ్గరకు తీసుకొచ్చారన్న నిర్మల సీతారామన్... ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా డీబీటీ అమలు చేస్తున్నారన్నారు. గతంలో కేంద్రం రూ. 100 ఇస్తే రూ.15 మాత్రమే లబ్దిదారుడికి చేరేదని, కానీ ఇప్పుడు కేంద్రం ఎంత ఇస్తే అంత మొత్తం నేరుగా పేదవాడి ఖాతాకు చేరుతోందని చెప్పుకొచ్చారు. మోదీ ప్రధాని అయ్యాక పథకాల్లో లీకేజీ అన్నదే లేకుండా అమలవుతున్నాయ న్నారు. ముద్ర స్కీం ద్వారా ఎలాంటి గ్యారంటీ లేకుండా చిరువ్యాపారు లకు రుణాలు అందుతున్నాయని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

## కలసికట్టుగా ముందుకు

- పార్టీలో ఐక్యతా లోపం సరికాదు
- కలసికట్టుగా ముందుకు సాగితేనే ప్రజల్లో గుర్తింపు
- ముఖ్యనేతల సమావేశంలో అమిత్ షా చురకలు
- అమిత్‌షా కాన్వాయ్‌కు అడ్డంగా టిఆర్ఎస్ నేత కారు
- భద్రతా వైఫల్యంపై లక్ష్మణ్ మండిపాటు
- మోడీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు పరికరాలు పంపిణీ

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజామంటలు): కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో బీజేపీ ముఖ్యనేతల సమావేశం ముగిసింది. ఈ మీటింగ్ గంటన్నర పాటు జరిగింది. ఈ సమావేశమంతా హాట్ హాట్‌గా జరిగినట్టు సమాచారం. జాతీయ నాయకత్వం అంచనాలను అందులేకపోతున్నా రన్నంటూ అమిత్ షా పార్టీ నేతలకు చురకలు అంటించినట్టు తెలుస్తోంది. పార్టీలో ఐక్యత కొరవడినట్లు తన దగ్గర సమాచారం ఉందని అన్నట్టు తెలుస్తోంది. ప్రజల్లో బీజేపీ పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ.. నాయకులు ఇంకా కష్టపడితేనే ఫలితముంటోందని పార్టీ నేతలకు అమిత్ షా హితబోధ చేసినట్టు సమాచారం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రకు స్పందన బాగుందని.. మిగతా నేతలు సైతం ప్రజల్లో ఉండాలని అమిత్ షా సూచించారు. అధికార టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై మరింత దూకుడుగా వెళ్ళాలని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక పై ఫోకస్ పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నిక కోసం త్వరలో పార్టీ తరుపున కమిటీని నియమించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై తెలంగాణ బీజేపీ నేతలకు అమిత్ షా దిశానిర్దేశం చేశారు. ఇందులో బండి సంజయ్, లక్ష్మణ్, కిషన్ రెడ్డి, తరుణ్ చుగ్ తదితర నేతలు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా భద్రతా వైఫల్యంపై పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. హరిత ప్లాజా వద్ద హోమ్ మంత్రి అమిత్ షా కాన్వాయ్ కి ఓ కారు అడ్డుగా వచ్చింది. ఐదు నిమిషాలు పాటు అమిత్ షా కాన్వాయ్ ఆగిపోవడంతో అంతా బేజారై పోయారు. కారు పక్కకు తీయక పోవడంతో కారులో వ్యక్తిపై పోలీసుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా భద్రత సిబ్బంది అడ్డుగా వచ్చిన కారు వెనుక అద్దాలు పగలగొట్టింది. కారు యజమాని టీఆర్ఎస్ నేత గోసుల శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌ను పంజాగుట్ట



పోలీసులు విచారిస్తున్నారు. అమిత్ షా టూరు భద్రత వైఫల్యంపై ఎస్బీ ఇంటెలిజెన్స్ అధికారులు రివ్యూ ఇచ్చారు. అమిత్ షా కాన్వాయ్‌కు కారు అడ్డు పెట్టడంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యంగా ఆరోపించారు. భద్రత వైఫల్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ కోరారు. అస్సోం సీఎం హిమంత బిశ్వశర్మ పై దాడిని టీఆర్ఎస్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోం ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన గణెళిష్ నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్‌కు ముఖ్య అతిథిగా వచ్చారు. ఆయనను స్టేజీపై మాట్లాడనీయకుండా టీఆర్ఎస్ నేత మైక్ లాక్కున్నారు. ఈ ఘటనను ప్రస్తావిస్తూ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మోడీ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని కేంద్ర హోం మంత్రి తెలిపారు. అందరికీ విద్యుత్, ఉచిత సిలిండర్లు, టాయిలెట్ల నిర్మాణాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అమిత్ షా పంపిణీ చేశారు. అంతకుముందు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన హైదరాబాద్ సంస్థానం విమోచన దినోత్సవాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు.

## సిద్దిపేటలో ఘనంగా జాతీయసమైక్యతా వజ్రోత్సవాలు

### తెలంగాణ స్వేచ్ఛకోసం సమాజం ఆవత్తూ పోరాడింది

### జెండా ఆవిష్కరించి ప్రసంగించిన మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,సెప్టెంబర్17: 74 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని, రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటు న్నామని తెలియజేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మంత్రి హరీష్ రావు జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. సిద్దిపేట జిల్లా ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలనూ తెలంగాణ జాతి స్ఫూర్తిని ప్రతిబింబించెల మూడు రోజుల పాటు వైభవంగా జరపాలని హరీష్ రావు నిర్ణయించారు. గాంధీ నెలకొల్పిన సామరస్య విలువల వల్ల జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం వల్ల మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి భావనల వల్ల దేశానికి తొలి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యం వల్ల సంస్థానాలు భారతదేశంలో కలిసిపోయి దేశం ఏకీకృత మైందని ప్రశంసిచారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని కొనియాడారు. ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యతని హరీష్ రావు గుర్తు చేశారు. ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్ మొదలు షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామన్నారు. దేశం అనుసరిస్తున్న జీవన సూత్రం భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అన్నారు. 75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందని, కెసిఆర్ నేతృత్వంలో 14 ఏళ్ల పోరాటం చేశారని, అమరుల త్యాగ ఫలిత మని, 4కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చి నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని ప్రశంసించారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరోసారి నెమరువేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాలుగు దశాబ్దాల పైగా నాన్చివేతకు గురైన సిద్దిపేటకు జిల్లా హోదా దక్కడంతో పాటు పోలీస్ కమిషనరేట్ గా మారింది. కరువుతో తండ్లాడిన భూముల్లో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తెచ్చి పారిస్తున్నాము. మన జిల్లాలోని అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు నిండుకుండలను తలపిస్తున్నాయి. గౌరవెల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి నీళ్లు మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నేలలను స్పృశించడం అద్భుత ఘట్టమనే చెప్పాలి.. ఒక్క పంటకు కూడా నోచుకోని భూముల్లో నేడు రెండు పంటలు పండుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే ఇది సాధ్యమైందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. రైతు ఆత్మ విశ్వాసం నింపేలా రైతు బంధు, రైతు కుటుంబాలకు మనో ధైర్యం కల్పించేలా రైతు భీమా పథకాలను మన జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని హరీష్ రావు తెలిపారు. విద్యారంగంలో మన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉజ్వల ఘట్టాన్ని లిఖించారని అన్నారు. జిల్లాలోని 36 గురుకుల విద్యాలయాలు దాదాపు 15వేల మంది విద్యార్థులతో కిటకిటలాడుతున్నాయి. సిద్దిపేట జిల్లా విద్యాక్షేత్రంగా అభివృద్ధి చెందుతున్నది. ఇప్పటికే హార్టికల్చర్ యూనివర్సిటీ, ఫారెస్టు కళాశాల, ప్రభుత్వ మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల, నలువైపులా పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. త్వరలోనే వెటర్నరీ కళాశాల, ఫార్మసీ




కళాశాల, లా కళాశాలు తెచ్చుకోబోతున్నామన్నారు. సిద్దిపేట జిల్లాలో ఒకప్పుడు చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా హైదరాబాద్‌కు తరలించే పరిస్థితి ఉండేది. నాడు ప్రభుత్వ దవాఖానలను పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ నేడు సిద్దిపేట జిల్లాను ఒక మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుకోవడం జరిగింది. ఎంతటి పెద్ద రోగానికైనా ఇక్కడే చికిత్స అందించేలా వసతులను ఏర్పాటు చేసుకున్నాం.

ప్రభుత్వ మెడికల్ కళాశాలను తెచ్చుకున్నాం. దీనికి అనుసంధానంగా 950 పడకలతో ఉచిత పెద్దాస్పత్రి త్వరలోనే అందుబాటులోకి రానున్నది. సిద్దిపేట జనరల్ ఆసుపత్రిలో ఉచితంగానే ఎక్స్‌రే, ఈసీజీ, టుడీ ఈకో, అల్ట్రా సౌండ్ స్కానింగ్, మామోగ్రఫీ, డయాలసిస్, సిటి స్కానింగ్, డయాగ్నసిస్ సేవలను నిరాటంకంగా అందించడం జరుగుతున్నది. గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ ఆసుపత్రుల్లోనూ డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. గుక్కెడు తాగునీటి కోసం అల్లాడిన సిద్దిపేట జిల్లా ప్రజలకు నేడు శుద్ధమైన మంచినీరు అందుతున్నది. భారత దేశంలోనే రైతులకు ఉచితంగా విద్యుత్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. పట్టణాల దశ,దిశ మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**ధర్మపురి సెప్టెంబర్ 17(ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ విగ్రహం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కేంద్ర ప్రభుత్వ తెలంగాణ ప్రాంతానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం అన్నారు.



ఎల్కతుర్తి నుండి ఆదివాసి బంజారా ఆత్మీయ మహాసభకు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆర్టీసీ వాహనంలో బయలుదేరిన గిరిజనులు. ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న హైదరాబాదుకు తరలి వెళ్లడానికి ఎల్కతుర్తి మండలం లోని ప్రతి గ్రామపంచాయతీ నుండి పంచాయతీ సెక్రటరీలు గిరిజనులు బయలుదేరారు.

# రజక జాతికి ప్రకాష్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**మల్లాపూర్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో అన్ని గ్రామాలకు చెందిన రజకులు బారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న ప్రకాష్



రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ఒక మీడియా ఛానల్ లో చర్చ సంధర్భంగా భాజపా రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి చాకలి ఐలమ్మ పోరాటాన్ని చిట్టెలుక తో పోల్చడం, దొడ్డి కొమురయ్య పోరాటాన్ని కించపరచడం జరిగిందని వెంటనే వారు రజక (చాకలి) జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. లేనిచో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండపెల్లి నర్సయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మీ రాజం, ప్రదాన కార్యదర్శి జంబుక రమేష్, మాదాపురం గురువయ్య, వేములవాడ దేవరాజం, కదుర్కపు రాజేంధర్, చందనగిరి నరేష్, మాద భూమయ్య, గంగరాజం, గున్నాల గంగరాజం, చింతల తడుపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కదారి రాజు పాల్గొని ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 17న విమోచన దినం జరుపుకోవాలన్నారు. మహిళలు గ్రామస్తులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ టైగర్, పద్మశాలి చేనేత ముద్దుబిడ్డ నల్ల నరసింహులుకు నివాళులు

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా తెలంగాణ టైగర్, పద్మశాలి చేనేత ముద్దుబిడ్డ నల్ల నరసింహులుకు చేనేత కార్మికుల సంఘం, పద్మశాలి కుల బంధువులు, కుటీంబీకులు కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాటి నైజాం రాచరిక వ్యవస్థ రద్దు చేయాలని దున్నేవానికె భూమి కావాలని, ఈ ప్రాంత



దుష్ట రాక్షసుడు ప్రజల మాన ప్రాణాలు హతమారుస్తున్న విస్నూర్ రామచంద్రారెడ్డి, తన తల్లి జానకమ్మ హత్యకాండ అరాచకం దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా గ్రామదళాలుగా పని చేసిన నల్ల నర్సింహులు అని వక్తలు కొనియాడారు. చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ మాట్లాడుతూ.... పోరాటయోధుడిని గుర్తించి చరిత్ర పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని, ఆ పోరాట చరిత్ర నేటి తరానికి స్ఫూర్తి సందేశం కావాలని, ఈ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల విగ్రహాలు హైదరాబాద్ లోని ట్యాంక్ బాండ్ పై ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ బాలనర్సయ్య, సొప్పరి సోమయ్య, కుటుంబ సభ్యులు అరుణ, డా. శ్రీనివాస్, నల్ల యాదగిరి, సామల పరమేశ్వర్, బిర్రు విష్ణు అశోక్ పోపా పట్టణ కార్యదర్శి అక్కలదేవి సింహాద్రి, పిట్టల సతీష్, బింగి యాదగిరి, బిట్ల శంకర్, భాస్కర్, ఎనగందుల కృష్ణ, చేనేత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి చిటుకుల అంజయ్య, దోర్నాల కుమార్ పాల్గొన్నారు.

# ఈ నెల 18 న జాతీయ సమైక్యత వజ్రోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ నెల 18 న స్థానిక ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో సాంస్కృతిక కార్యక్రమాల కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, త్రాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి నిర్వహించబడే సాంస్కృతిక కార్యక్రమాలలో పేరిణి శివతాండవం, పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఒగ్గు కథ చిందు యక్షగాన కళారూపాలతో పాటు బోనాలు బతుకమ్మల ఆటపాటలతో నృత్య కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం కళాకారులను సన్మానించుకోవడం జరుగుతుందని కార్యక్రమానికి ప్రేక్షకులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# డబల్ ఇంజన్ (మోదీ - షా) సిద్ధాంతం బిజెపి పాలన

- ఒక ఇంజన్ మతోన్మాదం(షా), మరో ఇంజన్ కార్పొరేటీకరణ (మోదీ)
- దేశ భవిష్యత్ కోసం ఇంజన్లను ఇంటికి పంపాల్సిందే
- "తెలంగాణలో మతోన్మాదానికి స్థానం లేదు, ఖబర్దార్"
- సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** దేశంలో బిజెపి డబల్ ఇంజన్ పాలన నడిపిస్తుందని, ఈ ఇంజన్లకు మోదీ – షా లు డ్రైవర్ లుగా వ్యవహరిస్తున్నారని, మోదీ ఇంజన్ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా దోచి పెడుతూ ప్రయాణిస్తుంటే, అమిత్ షా ఇంజన్ మతోన్మాదం చర్యలను వ్యాప్తి చేస్తూ ముందుకు సాగుతుందని, దేశ భవిష్యత్ కోసం ఇంజన్లను ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందని సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. శనివారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రధాన రహదారి గుండా మోడీకి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకోగా అనంతరం జరిగిన భారీ బహిరంగసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు జాటోతు దర్గానాయక్, అక్కెనపెల్లి తిరుపతయ్య, సాయుధ పోరాట అమరుడు పందిగోటి వెంకటయ్య కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అనంతరం సీతారాం ఏచూరి, ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్మించింది కమ్యూనిస్ట్ పార్టీ అని తెలిపారు. 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి, 3వేల గ్రామ స్వరాజ్యాలను సాధించి వెట్టిచాకిరి రద్దు, కౌలుతగ్గింపు, దున్నేవానికే భూమిపై హక్కుల డిమాండ్ లను ముందుకు తెచ్చిందన్నారు. "నీ కాల్మొక్కుతా బాంచన్ దొర" అన్న పేద ప్రజలు కమ్యూనిస్ట్ పార్టీ కల్గించిన చైతన్యంతో జమీందార్ల, దేశముఖ్ల, భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలను ఎదురించి ఓడించారని తెలిపారు. మతతత్వపార్టీ బీజేపీకి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గురించి ఏం తెలుసు? 8 ఏండ్లలో లేనిది ఇప్పుడు ఎందుకు కాషాయానికి కొత్తరాగం అని ప్రశ్నించారు. ప్రజల బాధలు, కష్టాలు పట్టని బీజేపీ విమోచన పేరుతో చలికాగుతున్నది, రాజకీయ లబ్ధికోసమే విమోచన డ్రామాలను ఆడుతున్నదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ హిందూ, ముస్లింల మధ్య సాగిన పోరాటం అని చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని, దీనికీ కమ్యూనిస్టులు, ఎర్రజెండా వారసులు తిప్పికొట్టాల్సిన భాధ్యత మనపై ఉందని గుర్తుచేశారు. దేశంలో భాజాపా రాజకీయాలపట్ల అందరు ఆందోళనలో ఉన్నారని, ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీలకాముకులు మౌనంగా ఉండోదని, బీజేపీ దుర్మార్గ రాజకీయాలు తిప్పికొట్టాలన్నారు. దేశ రాజకీయాలు, పాలనలో గుణాత్మక మార్పురావాలి. దేశంలో ప్రజాస్వామిక ఫెడరల్ స్ఫూర్తిని బీజేపీ మంటగలుపుతుందన్నారు. ఈ ఏనిమిది ఏండ్ల బిజెపి పాలనలో పెరిగినంత తీవ్ర ఆర్ధిక అంతరాలు గతంలో ఎన్నడూ పెరగలేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో కార్పొరేట్లు తరించిపోతు, ప్రపంచ కుబేరుల జాబితాలో చేరేందుకు పోటీ పడుతున్నారని, లక్షల కోట్ల ప్రజాధనాన్ని రాయితీలుగా ప్రకటిస్తు దేశ ప్రజాసంపద, ప్రభుత్వ రంగసంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. మోడీ పాలనలో ఒక సంవత్సరంలో 4.5కోట్లు పెరిగిన అమితాషా ఆస్థి, 5 సంవత్సరాలలో 16రేట్లు పెరిగిన అమితాషా భార్య ఆస్థి, 5 సంవత్సరాలలో 16000రేట్లు పెరిగిన అమితాషా కొడుకు ఆస్థాలు చుస్తే "అచ్చేదిన్" ఎవరికీ వచ్చాయని విమర్శించారు. మోడీ రోజుకు 18 గంటలు కష్టపడి పని చేసిన దానికి ఫలితంగా 2013లో ప్రపంచ కుబేరులలో అదానీ 630వ స్థానం ఉంటే ప్రస్తుతం 2వ స్థానంలోకి ఎలా వచ్చారని, ఇందుకేనా మోడీ రోజుకు 18 గంటలు పని చేసి అదానీ, అంబానీల ఆస్తులు పెంచడానికా అని ప్రశ్నించారు. దేశంలో మోడీ జీఎస్టీ పేరుతో పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్, పాలు, పెరుగు, నిత్యావసర సరుకులతోపాటు రైల్వే టికెట్ రద్దుకు, స్మశానవాటికలపై జీఎస్టీ వేసి పన్నులపోటుతో దేశ ప్రజలకు గుండెపోటు తెప్పిస్తున్నారని విమర్శించారు. క్రొత్త విద్యుత్ చట్టాలు తీసుకొచ్చి విద్యుత్సంస్థల నష్టాల పేరుతో అంబానీ, ఆదానీలకు అమ్మేయాలని మోడీ కుట్ర చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తన కుటిలనీతిని ప్రదర్శిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన బిజెపేతర ఎమ్మెల్యేలను సంతలో పశువులను కొన్నట్లు కొని ప్రభుత్వాలను కూల్చే శిఖండి ఏక్ నాథ్ షిండేలను తయారు చేసే పనిలో మోడీ ఉన్నారని హెద్దేవా చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యేలను, ప్రజల మనోభావాలను తుంగలోతొక్కి ప్రజాతీర్పులకు వ్యతిరేకంగా నరేంద్రమోడీ రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూల్చడాన్ని అవినీతి కాదాంటావా? మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రంలోని మోదీ సర్కార్ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరించి కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనితో



దేశంలో నిరుద్యోగం 25% పెరిగిందన్నారు. బీజేపీ రాజకీయంగా ఎదగడానికి ఏ పార్టీనైనా చీలుస్తాం, అధికారం కోసం ఏమైనా చేస్తాం, ఎంతైనా చేస్తాం. అవసరం అయితే డబ్బుల ఏర, పదవుల ఏర, కాదంటే ఇ.డి, సీ.బీ.ఐ, ఐ.టి దాడులకైనా వెనుకాడం అనే పద్ధతిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఎనిమిది ఏండ్లలో మోడీ ప్రభుత్వం చేసింది ఏంటంటే దేశంలో కోర్టులు, మీడియా, ఎన్నికలు చివరికి ఫేస్ బుక్ అన్ని బీజేపీ కబంధహస్తాల్లో ఉంచుకోవడం అని అన్నారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా కుల, మత ఘర్షణలు సృష్టిస్తూ, ప్రశ్నించేగొంతుకలపై, అభ్యుదయవాదులపై దాడులు, రాజద్రోహం కేసులు బనాయిస్తూ దేశంలో రాజ్యాంగం రద్దు పేరుతో మనుధర్మశాస్త్రం అమలుకై, అధికారమే లక్ష్యంగా, మరోవైపు కులం, మతం, ప్రాంతం, భాషల పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు విచ్చలవిడిగా పెరిగాయన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల వల్లనే దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. ఈ మతోన్మాదం, ప్రైవేటీకరణ విధానాలు మారాలంటే ఈ డబుల్ ఇంజన్ (మోడీ– షా)లను ఇంటికి పంపాల్సిందే అని పిలుపునిచ్చారు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమ స్ఫూర్తితో దేశంలో మతసామరస్యానికి, ప్రాంతీయసామరస్యానికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర బీజేపీ పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాల్సిందే. ఇటువంటి పరిస్థితుల్లో బీజేపీ పీడితపాలన నుండి తెలంగాణతోపాటు అన్ని రాష్ట్రాల ప్రజలను విముక్తం చేయాల్సిన మహత్తర భాధ్యత సిపిఎం పార్టీపై ఉందన్నారు. నేడు పాలకులు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని, సరళీకరణ విధానాలను ప్రతిఘటించడం, మతోన్మాద శక్తులపై పోరాడటమే ప్రస్తుత కర్తవ్యమన్నారు. బిజెపి మతోన్మాదం బలపడకుండా ప్రత్యామ్నాయ శక్తులను బలపరుస్తూనే, మరోపక్క ప్రజా సమస్యలపై నిరంతరాయంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ భవిష్యత్తులో పార్టీ ఇచ్చే పిలుపులలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్, డి.జి.నర్సింగరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బత్తుల హైమావతి, పార్టీ సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్, ట్రాన్స్పోర్ట్ రంగం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, సిద్ధిపేట జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి కళావతి, రాళ్లబండి శశిధర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, భూక్యా చందు నాయక్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, మునిగేల రమేష్, కొడెపాక యాకయ్య, ఎన్నకుస కుమార్, ఎం.డి. అజారోద్దిన్, ఎం.డి. సభానా, బెల్లంకొండ వెంకటేష్, మండల కార్యదర్శులు బొడ్డు కరుణాకర్, గంగాపురం మహేందర్, సాదం రమేష్, మాచర్ల సారయ్య, ప్రజ్ఞాపూర్ నర్సింహులు, పాండ్యాల ఆంజనేయులు, పట్టణ నాయకులు బిట్ల గణేష్, బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, మంగ బీరయ్య, దూసరి నాగరాజు, గుంటిపెల్లి బాలు, పల్లెర్ల లలిత, పందిళ్ల కల్యాణి, చిర్ర రజిత, కొండ వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి.దస్తగిరి, గురజాల లక్ష్మినర్సింహారెడ్డి, పంపర మల్లేశం, బొట్టు సురేష్, పోత్కనూరి కనకాచారి, ఇంబరి కనకరాజు, అజ్మీర్ సురేష్, తేజావత్ గణేష్, లావుడ్యా అనిల్ చౌవాన లతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలనుండి ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రెపరెపలాడిన మువ్వన్నెల జండా

**ధర్మపురి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** వామపక్షాలు విద్రోహ దినంగా పాటిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ విలీన దినోత్సవంగా, బీజేపీ విద్రోహ దినంగా జరుపుతున్నది.



తెరాస అధినేత కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహిస్తోంది. ఈ ఏడు పలు పార్టీలు కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఇతర చోట్ల పతాకావిష్కరణలు గావించారు. ధర్మపురి నియో జకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ



మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మండల ప్రజా పరిషత్ లో ఎంపీపీ చిట్టిబాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్, సర్దార్ పటేల్ విగ్రహం వద్ద డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, వాడ వాడలా భాజాపా, ఏబీవీపీ నాయకులు, విద్యా సంస్థలలో బాధ్యులు జాతీయ పతాక ఆవిష్కరణలు గావించారు.

# విశ్వకర్మ భగవానుని ఆరాధన ఉత్సవాలు

**రాయికల్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణ మండల బులియన్ స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని ఆరాధన ఉత్సవాలు సంఘ



భవనంలో విశ్వకర్మ భగవానుని ప్రతిష్ఠించుకుని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు మూగల సంజీవ చారి, దూరిశెట్టి రంగయ్య మరియు రాయికల్ మండల విశ్వబ్రాహ్మణులందరు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేశారు.

# న్యాయవాద వృత్తిలో మహిళలు రాణించాలి

**జనగామ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** అవనిలో సగ భాగమైన మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళలపై నానాటికి అఘాయిత్యాలు పెరుగుతున్న ప్రస్తుత వ్యవస్థలో మహిళలు న్యాయవాద వృత్తి లోకి రావాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, ఫణీంద్ర భార్గవ్ లు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ లో తన పేరు నమోదు



చేసుకుని న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన జనగామకు చెందిన నరం కల్యాణిని ధ్రువీకరణ పత్రం ఇచ్చి అభినందించి మాట్లాడారు. సమాజంలో సరైన విలువల బోధన, ప్రగతిశీల భావాల ప్రచారం లేకపోవడంతో నానాటికి సమస్యలు తలెత్తున్నాయని, ప్రధానంగా మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమవుతున్నాయని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో సమాజ సమస్యలు బాగా తెలిసిన మహిళలు ఉన్నతమైన న్యాయవాద వృత్తిలోకి రావడం హర్షించదగిన విషయమని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశం పొందిన కల్యాణికి న్యాయవాదులు విప్లవ్ కుమార్, సాయిని నరేందర్, జన్ను పద్మ, నర్సింహా యాదవ్, రవికుమార్, జె.జె. స్వామి, గాంధీ, ప్రణయ, స్వాతి, రమ్య, ప్రజా ప్రతినిధులు వలిబాబా, సుదర్శన్ తదితరులు అభినందనలు తెలిపారు.



ఎల్కతుర్తి లో బిజెపి ఆధ్వర్యంలో విమోచన సంబరాలు జరుపుకుంటూ కేక్ కట్ చేసి బస్టాండ్ కూడలిలో ఉన్న జనాలకు స్వీట్లు పంచుతూ విమోచన దినం గురించి తెలియ పరచిన బిజెపి మండల అధ్యక్షుడు కొడతాడు చిరంజీవి, మూసేకి వెంకటేష్ యాదవ్, వేణు, ఎర్ర గొల్ల రాజు యాదవ్, కిట్టు, కోరే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామజీపెట్ గ్రామంలో కంటే జాన్విత 5సం. బాలిక డెంగ్యూ జ్వరంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి.



జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత. పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యులు సంగెం మహేష్, జెడ్పీ సీఈవో రామానుజన్ చార్యులు, ఎంపిడివోలు రాజేశ్వరి, గంగాధర్ మండల అధికారులు, జెడ్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతీయ దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** గొల్లపల్లి లో తెలంగాణ జాతీయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ నక్క శంకరయ్య సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, డిటి సుమన్, ఏవో కర్ణాకర్, ఎంఈఓ జమున దేవి, ఎస్సై దత్తాద్రి ఏపిఎం త్రివేణి



సింగిల్ విండో చైర్మన్లు డా. రాజు సుమన్ రావు, గందె వెంకట మాధవరావు, ఏఎంసీ కార్యాలయ కార్యదర్శి పైజోద్దీన్, మండల వైద్యాధికారి డాక్టర్ లవకుమార్ జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మారంపల్లి బాబు. ఆయా కార్యాలయంలో ఆయా గ్రామపంచాయతీలో కార్యాలయంలో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతాలపన చేశారు. వెనుగుమట్ల, తిరుమలాపురం (పిడి), శంకర్రావుపేట గ్రామాల్లో స్థానిక బిజెపి శ్రేణులు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, సర్పంచులు ఉప సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి ఎరివేని రమేష్, అలిశెట్టి రవీందర్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి

**మెట్ పల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ సమైక్యతా



వజ్రోత్సవాల సందర్భంగా గ్రామం పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగ రెడ్డి, వార్డ్ ఎంపీటీసీ మంచాల సుమలత శివ కుమార్, వార్డు మెంబెర్స్ రాకేష్, నాగరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ రాధిక, లత, ఉమా, నీరజ, లక్ష్మి, ఆశలు సుమిత్ర, లావణ్య, స్వప్న, వినయశ్రీ గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రకాష్, గణపతి, రమేష్ మరియు హరీష్ తదితరులు పాల్గొన్నారు.




భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల కొమురయ్య, మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.



తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం పట్టణ సమైక్య కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. కార్యక్రమంలో కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్ చుక్క నవీన్, డిఎంసి సునీత, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు అరుణ, ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదినం, ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

**మల్యాల సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** భారత దేశ ప్రధాన మంత్రి శ్రీ



నరేంద్ర మోడీ 72 వ జన్మదినం పురస్కరించుకొని మల్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు శ్రీ నేరెళ్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని ప్రపంచదేశాల్లో అగ్రగామి దేశంగా నిలబెడుతూ అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ఆశీస్సులతో కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో వందేళ్లు కలకాలం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాచర్ల రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, ఒబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ఒబిసి మోర్చ మండలాధ్యక్షుడు కొక్కెర శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షుడు పిల్లి రాజశేఖర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కొత్తూరు సందీప్, నక్క అనిల్, జనగాం రాములు, కెల్లేటి రమేష్, కొణిదెల రాజన్న, భూసారపు మౌనిక్, కందుల వినోద్, మధుకర్, సాగర్, కరబూజ చక్రంగౌడ్, గాండ్ల శ్రీనివాస్, డబ్బు గోవర్ధన్ రెడ్డి, సున్నకుల శ్రీనివాస్, కుక్కల మధు, అనిల్, నీలం రవి, రాజేందర్, సతీష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**మెట్ పల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** పురపాలక సంఘం కార్యాలయంలో



తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొనగా వారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రాణా వేణి సుజాత సత్య నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ సమైక్య విమోచదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్లు కో ఆప్షన్స్ నాయకులు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణం స్వర్ణ కార సంఘంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

# పెన్షనర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సంబరాలు

### తెలంగాణ విముక్తి పోరాట యోధుల కుటుంబీకులకు సన్మానాలు

**జగిత్యాల సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సంబరాలు నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘం సమావేశ మందిరంలో ఈ సందర్భంగా తెలంగాణ విముక్తికి నిజాం నిరంకుశ పాలనను ,రజాకార్లను ఏదిరించి పోరాడిన జిల్లా లోని పోరాట యోధుల కుటుంబీకులను సన్మానించారు. సంఘ సభ్యులు అందరికీతెలంగాణ జాతీయ సమైక్యతా మెమోంటోలు అందజేశారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో రజాకార్ల అకృత్యాలను ఎదిరించిన హరి నర్సయ్య పటేల్, గౌరిశెట్టి సాంబమూర్తి, పుప్పాల ఆశాలు, పుప్పాల నారాయణ, బండారి రాజం, తదితరుల గురించి ప్రస్తావించి నివాళు లర్పించారు. హరి నర్సయ్య పటేల్ నా తాత, దత్తత తండ్రి అయినందుకు గర్వంగా ఉందని హరి అశోక్ కుమార్ అన్నారు. తమ పాత భవనంలో భూగృహం ఉండేదని అందులో హరి నర్సయ్య పటేల్ చుట్టుపక్కల గ్రామాల వారికి ఆశ్రయమిచ్చేవారని, తన అనుచరులతో ఉంటూ రజాకార్లతో పోరాడే వారని మా అమ్మమ్మ చెప్పేదన్నారు. రాష్ట్రంలో కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, జర్నలిస్టు శోయాబుల్లా ఖాన్, పి.వి.నర్సింహా రావు,మర్రి చెన్నారెడ్డి,వందేమాతరం రాం చందర్ రావు,లాంటి ఎందరో మహనీయులు నాడు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని కీర్తించారు. తరాలు మారుతున్న క్రమంలో వీరి పోరాట స్మృతులు కనుమరుగు అవుతున్నాయని, వీరి చరిత్ర గురించి చేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, టీ రెవెన్యూ జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.వకీల్,పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెళముల ప్రకాష్, ఎం.డి. యాకూబ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షుడు కంద్లే గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు రాయల్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, జిల్లా మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, గంగమ్మ, కమల, విజయలక్ష్మి, జిల్లా కార్యవర్గం, జిల్లాలోని అన్ని యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబరు 17 (ప్రజామంటలు):** ఆదివాసీల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాదులోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఆదివాసీ, గిరిజన,బంజారా బహిరంగ సభకు జగిత్యాల నియోజకవర్గం నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లిన 10 బస్ లని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సందర్భంగా సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల ప్రజలతో పాటు, ఆదివాసీ, గిరిజనుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆదివాసులకు అన్ని మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయాల నిధులు ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అటవీ హక్కుల చట్టం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, అటవీ ఉత్పత్తులపై ఆధారపడ్డ అడవి బిడ్డలకు స్వావలంబన ప్రసాదించే దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. గిరిజన విద్యాభివృద్ధి కోసం రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ప్రారంభించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇక దక్షిణ భారత కుంభమేళాగా చెప్పుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ఉనికి చాటేలా అత్యంత వైభవంగా



నిర్వహిస్తోందన్నారు. గిరిజనులకు కేటాయించిన భూముల కి రైతు బంధు సైతం వర్తింప జేస్తున్నారు అని అన్నారు. గిరిజనులు రాజ్యాధికారం దిశగా నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేసి అధికారం కట్టబెట్టిన ఘనత ముఖ్యమంత్రి అని అన్నారు. రాయికల్ మండలం లో ముఖ్య పదవికి గిరిజనులను ఎంపిక చేశామని గుర్తు చేశారు. ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కొలుముల రమణ, ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17 ప్రజలందరికీ శుభాకాంక్షలు

### మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల సెప్టెంబర్ 17(ప్రజామంటలు):** జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు చెబుతూ... . చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తేదీకి – ఒక విశిష్టత ఉందన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా..జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా పథక ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సంబంధించి రాష్ట ప్రగతి జగిత్యాల జిల్లా ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి రవి తో పాటుగా ఎస్పి సింధు శర్మ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ ర్సన్ దావా వసంత, ఎమ్మెల్సీ ఎల్ రమణ తో పాటుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మరియు జిల్లాలోని ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయత ఉట్టిపడేలా కొనసాగాయి ఈ సమావేశం సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 74



సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందనీ.. . రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజోత్సవాలను ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్మాణాత్మకమైన ఆలోచననా ప్రణాళికలతో ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు

**మెట్ పల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాము ఇంటివద్ద జాతీయ జెండాను బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆవిష్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపకుండా సమైక్య దినోత్సవం టిఆర్ఎస్ జరపడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను తెరాస ప్రభుత్వం విస్మరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు జె ఎన్ సునీత యాదగిరి బాబు, మన్నే గంగాధర్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదశివ్, కొల్లేపు శ్రీను, దేవరాజం, కృష్ణమాచారి, కొల్లేపు శ్రీను, తోకల సత్యనారాయణ, వరలక్ష్మి, ఆడెపు రాజేశ్వర్, ఎదులాపురం కుమార్, బొడ్ల నాగేష్, బండారి రమేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట విజయ్, బీజేవైఎం అధికార ప్రతినిధి బొడ్ల



నరేష్, బీజేవైఎం కార్యవర్గ సభ్యుదు గోపినవేణి రమేష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్ పట్టణ ప్రధాన కార్యదర్శి కలిగొట శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు కుడుకల రఘు, బొడ్ల గౌతమ్ ,కార్యదర్శులు బీమానతి విజయ్, మిట్టపల్లి శివ, యమ వినోద్, రాజకిరణ్, సుంకే అశోక్, వివేక్, నవీన్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జగిత్యాల సెప్టెంబరు 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ స్వర్ణ కార సంఘంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా శాఖ అధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ...రక్తదానం మహాదానం అనే నినాదంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో స్వర్ణకార సంఘం నిర్వాహకులు రక్తదాన శిబిర నిర్వహణపట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇప్పటివరకు 50 సార్లకుపైగా రక్తదానం చేసిన బాలాజీ ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు తోగిటి గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఎనగంటి రవి కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, వేణుగోపాల్, పట్టణ యూత్ అధ్యక్షుడు గిరి



నాయకులు కట్రోజ్ శ్రీనివాస్, ఎర్రోజు రాజన్ కుమార్, సుగునాకర్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్, కూతురు శేఖర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పీఐబీ ఆధ్వర్యంలో ఫొటో ఎగ్జిబిషన్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ప్రెస్



ఇన్ఫర్మేషన్ బ్యూర్ ఆధ్వర్యంలో పోటో ప్రదర్శన నిర్వహించారు. వేలాది మంది ఫొటో ప్రదర్శన తిలకించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సౌత్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఎస్.వెంకటేశ్వర్, పీఐబీ డైరెక్టర్ శృతి పాటిల్, హైదరాబాద్ సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ హరిబాబు, డిప్యూటి డైరెక్టర్ డా. మానస కృష్ణ కాంత్, పీఐబీ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వ్యాన్ పట్టివేత, కేసు నమోదు

### ఎస్సై దాస సుధాకర్

**చిగురుమామిడి సెప్టెంబర్ 17 ( ప్రజామంటలు):** శనివారం రోజున తెల్లవారుజామున చిగురుమామిడి మండలంలోని రామాంచ వాగు నుండి



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు అని సమాచారం రావడంతో చిగురుమామిడి ఎస్సై.డి.సుధాకర్, కానిస్టేబుల్ శ్రీనివాస్, దేవయ్య,లు కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యాన్ ను సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యాన్ యజమానీ హుస్నాబాద్ కు చెందిన తిప్పట్ల రాజు గా గుర్తించి అతని పైన కేసు నమోదు చేసి వాహనంను సీజ్ చేయడం జరిగింది. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఎంతవారలైన ఉపేక్షించబోమని చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లను ఎస్సై అభినందించారు.

## స్వచ్ఛత పై మహిళలకు, విద్యార్థులకు అవగాహన

### కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** వర్ష కొండ లో "జిల్లా స్వచ్ భారత్ మిషన్ "రాబోవు మహాత్మా గాంధీ జయంతి ని



పురస్కరించుకొని ఈనెల 15 నుండి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛ తా హీ సేవ" కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ మహిళలు, యువకులు, విద్యార్థులచే సమావేశం ఏర్పాటుచేసి వారికి ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను వినియోగించడం నిషేదమని, దాని వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించడం జరిగింది. అలాగే ఇల్లు, వీధులను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం "స్వచ్ఛ గ్రామంగా" రూపొందుతుందని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు, యువకులు శ్రమదానం చేసి పాఠశాల పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్న రాజన్న, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాకేష్, అంగన్వాడి టీచర్లు, మహిళ సంఘాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు పాల్గొన్న సికింద్రాబాద్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం బన్సీలాల్ పేట డివిజన్



పద్మారావునగర్ లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద జిల్లా బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ తెలంగాణ విమోచనకు చేసిన పోరాటం, కృషిని అభినందిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. ఈసందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ టి. రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, జనరల్ సెక్రటరీ బి. లక్ష్మన్, నాయకులు దిలారి లక్ష్మీ, నర్సమ్మ, అండాలు, ఏ.మాధవి, కిషన్, సదానంద్, ప్రవీణ్ కుమార్, శరత్, శ్రీకాంత్, బి. సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసే శ్రీ సువర్ణ దుర్గా సేవా సమితి అమ్మవారి నవరాత్రుల కరపత్రాన్ని ఆలయ చైర్మన్ బ్రహ్మాండభేరి నరేష్ ఆవిష్కరణ చేశారు. పాల్గొన్న తెరాస నాయకులు వోద్ది రామ్మోహన్ రావు మరియు ఆలయ డైరెక్టర్ లు వొంటిపులి రాము, భారతి, రమ మరియు నిర్వాహకులు రాంగోపాల్, త్రిలోక్ మరియు సభ్యులు

## బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు

**కథలాపూర్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మండల బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిజెపి నాయకులు సర్దార్ వల్లభాయ్



పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పోరాటాన్ని గుర్తు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. కేంద్రప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు కంటే సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సర్పంచ్ కంటే నీరజ, సీనియర్ నాయకులు ఎద్మల వినోద్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, బైర మల్లేషం, మొలిగే శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, గంద్ర విజయ్ రావు, బండ అంజయ్య, రాజం, మల్యాల మారుతి, శ్రీరాముల ప్రకాష్, ప్రవీణ్, బద్రి సత్యం, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "షీ టీం" ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ హాస్టల్ లో విద్యార్థినిలను అవగాహన కార్యక్రమం

**జగిత్యాల సెప్టెంబర్ 17(ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు శనివారం గౌట్ ఎస్సి, ఎస్టి రెసిడెన్షియల్ హాస్టల్ లో 'షీ




టీం' ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ ఎస్.ఐ. మాట్లాడుతూ... జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు 'షీ టీం' ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాట్ స్పాట్ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీస్ నిఘా ఉంచి అమ్మాయిలను,స్త్రీలను ఎవరు వేదించకుండా, ఒకవేళ ఎవరైనా వేదించినట్లైతే వారిని తక్షణమే పట్టుకొని వారికీ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి, కేసు నమోదుచేసి వారి పై చర్యలు తీసుకుంటుంటామని అన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పాక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీలత, 'షీ టీమ్' ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు, 150 మ0ది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలు

**కొడిమ్యాల సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల



కేంద్రంలోని విజ్ డమ్ శ్రీ విద్యా భారతి విద్యాసంస్థలలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రోజున ప్రిన్సిపల్ దీకొండ అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యసమాజ్‌లో విమోచన వేడుకలు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ విమోచన



దినోత్సవ వేడుకలను శనివారం సికింద్రాబాద్ మేడిబావి ఆర్యసమాజ్ లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వేదపండితులు డా. కె. సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కె.పి. నర్సింగ్ రావు, రాజ్ కిరన్, భానుప్రకాశ్, జీకే. కిరన్ పాల్గొన్నారు.

## నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల సంబరాలు

**కొడిమ్యాల సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహము వద్ద నిజాం విముక్త స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఉక్కుమనిషి) చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని



ఆవిష్కరించి సంబరాలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఉత్సవ సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అకుతోట శ్రీనివాస్ రెడ్డి జండా ఆవిష్కరణ చేయగా ప్రధాన వక్తగా హాజరైన వేముల రాంరెడ్డి మాట్లాడుతూ.... నైజాం పరిపాలకుల పాలన గురించి పూర్తి వివరిస్తూ ఆ సమయంలో భారత హోమ్ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఉక్కుమనిషి) అన్ని సంస్థానాలను విలీనం చేస్తూ 1948 సెప్టెంబర్ 13వ తేదీన హైదరాబాద్ నలు దిశల భారత సైన్యాన్ని పంపి నిజాం మెడలు వంచి ఈ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని తెలుపుతూ అది సెప్టెంబర్ 17 న అమలులోకి వచ్చిందని తెలిపారు. వచ్చిన తెలంగాణ స్వాతంత్ర్యాన్ని, ఈ ధర్మాన్ని, దేశాన్ని, మనమనందరం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల రాంరెడ్డి, స్థానిక ఉత్సవ సమితి సభ్యులు కంచర్ల గంగాచారి, మంచాల శ్రీనివాస్, కోల అనిల్, చెన్న దేవేందర్, బొమ్మ సురేష్, నాంపెల్లి రాంచంద్రం, బైరి కార్తీక్, వడ్లకొండ బుచ్చిరాములు, ఆకునూరి తిరుపతి, కాయిత అంజయ్య, ఇమ్మడి అనిల్, తిరుపతి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అప్పటి హోం మంత్రి వల్లభాయ్ పటేల్‌ది జాతీయ సమైక్యతా వాదం

- ప్రస్తుత హోం మంత్రి అమిత్ షా ది విచ్ఛిన్నకర నాదం
- మత విద్వేష బీజాలను నాటడం బీజేపీ నాయకులు మానుకోవాలి
- బీజేపీ నాయకుల తీరు దేశ సమగ్రతకు చేటు
- ప్రతి ఒక్కరికీ విశాల దృక్పథం అవసరం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ సెప్టెంబరు 17 (ప్రజామంటలు):** దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలో అప్పటి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యతా వాదంతో ముందుకు సాగారని... కానీ ప్రస్తుత హోం శాఖ మంత్రి అమిత్ షా మాత్రం దేశ విచ్ఛిన్నకర నాదంతో వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. మత విద్వేష బీజాలు నాటడం వంటి చర్యలను బీజేపీ నాయకులు మానుకోవాలని వినోద్ కుమార్ సూచించారు. బీజేపీ నాయకుల వైఖరి వల్ల దేశ సమగ్రతకు చేటు వాటిల్లుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విశాల దృక్పథం ఉండాల్సిన అవసరం ఉందని, సంకుచిత భావంతో ఏమీ సాధించలేరు అని, ఈ వాస్తవాన్ని గ్రహించి మెలగాలని వినోద్ కుమార్ అన్నారు. అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని దాదాపు 540 సంస్థానాలను భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలోకి విలీనం చేశారని.. అందులో భాగంగానే హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత దేశంలో అంతర్భాగం చేశారని వినోద్ కుమార్ గుర్తు చేశారు. వల్లభాయ్ పటేల్ విశాల దృక్పథం కలిగిన వ్యక్తి అని, బీజేపీ నాయకుల వలె సంకుచిత భావం ప్రదర్శించలేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం మేరకు మత విశ్వాసం కలిగి ఉండటం ప్రజల ప్రాథమిక హక్కు



అని.. అయితే మత ఛాందస వాదం మాత్రం దేశానికి పెను ప్రమాదం అని వినోద్ కుమార్ అన్నారు. భారత భూభాగం వివిధ మతాలు, వివిధ సంస్కృతుల, నానా జాతుల సమ్మేళనం అని, సర్వ మతాలకు భారత దేశం ఇలవేల్పు అని, పశ్చిమ ఆసియాలోని కొన్ని దేశాలు మత ఛాందస వాదుల చేతిలోకి వెళ్లడంతో విధ్వంసకరమైన వాతావరణం నెలకొందని వినోద్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో దేశం, రాష్ట్రంలోని ప్రజలు కులాలు, మతాలు, రాజకీయ విద్వేషాలకు అతీతంగా జాతీయ సమైక్యతా భావంతో కలిసి ప్రగతి పథంలో పయనించాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ జనసమితి ఆఫీసులో తెలంగాణ విలీన ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ జనసమితి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విలీన దినోత్సవాలకు టీజేఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలీన దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... ' నిజాం నవాబులతో చేతులుగలిపి తెలంగాణ ప్రజలపై పడి పీక్కుతిన్న రక్కసి దొరల పాలనపై తిరుగుబాటు చేసి సాయుధ పోరాటంలో అమరులైన వీర యోధులను ఆయన స్మరించుకున్నారు. పన్నెండు వందల మంది అమరుల బలిదానంతో వచ్చిన తెలంగాణలో అప్రకటిత నిజాం పాలన నడుస్తుందని, దొరల పాలన అంతమొందించి అమరుల ఆశయాలు సాదించేందుకు యువత మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజేఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మోషే ఆనంద్, పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్,మాజీ ఎంపిటిసి గూడ రాజారెడ్డి,మాజీ విండో చైర్మన్ అబ్బిడి రాజారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కంతి రమేష్, గూడ నర్సారెడ్డి,వార్డ్ మెంబర్ల ఫోరమ్ కన్వీనర్ ఒద్దే సోమేశ్, పార్టీ మండల కార్యదర్శి కళాల ప్రవీణ్, యువ జనసమితి



నాయకులు తిరుపతి, మనిదీప్, గజ్జ రాజేందర్, బాస లీడర్ సాయన్న, నంద గోపాల్, బద్దీ రాములు, ఏశాల గంగారెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్,మోషే సంజీవ్, ఒర్రె మహేందర్, గజ్జ శేఖర్, రమేష్, చిట్యాల రాజేందర్, బాధనకుర్తి గంగారెడ్డి, కంతి లింగారెడ్డి, కొలకాని చిన్న నర్సయ్య, నాంతాబాద్ సతీష్, కృష్ణ,పసునూరి మారుతి, పత్తిరెడ్డి శ్రీనివాస్, కంతి ప్రశాంత్, దుబ్బాక ప్రసాద్, నలిమేల సాయిలు, గాంధారి హరీష్, గుమ్మడి నర్సయ్య, అన్నేపెల్లి అనిల్, శ్రీపాద ధర్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు**

**ధర్మపురి సెప్టెంబర్ 17(ప్రజామంటలు):** ఏటా 2కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించి ప్రధాని నరేంద్ర మోడీ మాట తప్పారని, వెంటనే మాట నిలబెట్టుకునే చర్యలు తీసుకోవాలని ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాడిపత్రి జీవన్ రెడ్డి, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు"శ్రీ శివసేన రెడ్డిల ఆదేశం మేరకు శనివారం ధర్మపురి క్షేత్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి మాట తప్పిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఈ రోజును జాతీయ నిరుద్యోగ దినోత్సవంగా ప్రకటించిన క్రమంలో, ధర్మపురి ప్రభుత్వ కాలేజీ కూడలిలో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. సింహారాజు ప్రసాద్... మాట్లాడుతూ ఇప్పటికైనా నరేంద్ర మోడీ గారు ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని, లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దేతున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులు అందరూ ఏకతాటిపైకి వచ్చి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయం అని వారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, భారత్ జోడో యాత్రకు వస్తున్న ప్రజాదరణ చుస్తే అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారములోకి



రాగానే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంగనభట్ల దినేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అజయ్, మండల యూత్ అధ్యక్షులు రాందేని మోగిలి, పట్టణ అధ్యక్షులు అప్పం తిరుపతి, అసెంబ్లి సెక్రటరీలు సుముఖ్, సాయి, మాజీ ఎంపీటీసీ మల్లేశం యూత్ నాయకులు అశెట్టి శ్రీనివాస్, అయ్యోరి మహేష్, జాజల రమేష్, స్తంభంకాడి గణేష్ యూత్ సోషల్ మీడియా ఇంచార్జి భారత్ భూమేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 22న ఇందుర్తి నూతన గ్రామపంచాయతీ

**ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం ...**

**చిగురుమామిడి సెప్టెంబర్ 17 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో 22 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ఈ నెల 22న స్థానిక ఎమ్మెల్యే వోడితెలా సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఇందుర్తి గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి తెలిపారు శనివారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం పరిశీలించి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు గ్రామపంచాయతీ పక్కా భవనం కోసం ఎన్నో ఏళ్ల కలగానే ఇందుర్తి గ్రామ ప్రజలకు నిలిచింది పక్క భవనం లేక కిరాయి ఇండ్లలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో( ఓల్డ్) భవనంలో ఉంటూ కాలం గడపడం జరిగింది. అది కూడా పూర్తిగా శిథిలావస్థం కావడంతో అప్పటి సర్పంచ్ ఇప్పటి ఎంపిటిసి అందే స్వప్న చిన్న స్వామి, పలు సందర్భాలలో జనరల్ బాడీ సమావేశంలో కోరగా స్థానిక ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయగా కొన్ని అనివార్య కారణాలచే నిలిచిపోవడం జరిగింది. ఎట్టకేలకు మరొకసారి ఇప్పటి సర్పంచ్ అందే స్వరూప పెద్ద స్వామి తో పాటు పాలకవర్గం చొరవతో స్థానిక ఎమ్మెల్యే




సహకారంతో నూతన గ్రామపంచాయతీ పక్క భవనం పూర్తి చేయడం జరిగింది. దీనిని ఈనెల 22న స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో పాటు ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్ తో ప్రారంభోత్సవం జరుపుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట సతీష్, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, నాయకులు అందే స్వామి, అందే చిన్నస్వామి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతపూల అంజయ్య, వార్డు సభ్యులు డాక్టర్ శ్రీను, సిరాజ్, ప్రభాకర్, తిరుపతి, లక్ష్మణ్ సతీష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం

**చిగురుమామిడి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం సర్వసృష్టికి కారణభూతుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ పూజ మహోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వబ్రాహ్మణ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ పరబ్రహ్మ చిత్రపటాలను పూరేగిస్తూ శోభాయాత్ర జరిపి కుటుంబ సమేతంగా యజ్ఞం పూజాది కార్యక్రమాలు నిర్వహించి పంచభూతాలకు పంచ శక్తులకు పంచ జ్ఞానాలకు ప్రతీకమైన భగవాన్ విశ్వకర్మ భగవద్వజాన్ని ఆవిష్కరించి మహా అన్నదాన కార్యక్రమాలు జరిపారు ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల విశ్వబ్రాహ్మణ కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సదాచారి, బ్రహ్మచారి సదాచారి శ్రీనివాస్ తిరుపతి బ్రహ్మానంద చారి రాజు వెంకటేష్ బాలకృష్ణ వెంకన్న రాములు



సత్తయ్య రాజేందర్ మల్లేశం కృష్ణమాచారి కొమురయ్య రమేష్ ప్రశాంత్ సూరి నరేష్ చిరంజీవి వెంకటయ్య విష్ణు సంపత్ సత్యనారాయణ తదితరులతోపాటు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు

**కొడిమ్యాల సెప్టెంబర్ 17 (ప్రజా మంటలు):** కొడిమ్యాల మండలం లోని నమిలికొండ గ్రామానికి చెందిన పూడూర్ సింగిల్విండో డైరెక్టర్ శివప్రసాద్ రెడ్డి కి ఆక్సిడెంట్ కాగా వారిని మరియు హిమ్మత్ రావు పెట్ గ్రామానికి చెందిన పడిగేలా దేవయ్య కరీంనగర్ లో ప్రతిమ హాస్పిటల్ లో అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని మరియు కొడిమ్యాల మండల కేంద్రనికి చెందిన కాయిత రాజు అనారోగ్యం తో బాధపడుతుండ గ వారిని పరామర్శించి జాగ్రత్తలు తీసుకోవాలని కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి సింగిల్విండో చైర్మన్ పోలు రాజేందర్, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్, యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మరెడ్డి, తెరాస గ్రామశాఖల అధ్యక్షులు సాగర్ రావు, చెల్లా లక్ష్మణ్, నాయకులు బోలుమాల్ల గంగరాజం పాల్గొన్నారు.



## గాంధీ ఆసుపత్రిలో విమోచన వేడుకలు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శనివారం తెలంగాణ విమోచన, సమైక్యత వేడుకలను ఘనంగా నిర్వహిం ఓచారు. ఈసందర్భంగా మెయిన్ బిల్డింగ్ ఎదురుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణాలు తెగించి పోరాటం చేసిన త్యాగధనులను ఈసందర్భంగా వక్తలు తమ ప్రసంగంలో కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ డా.నర్సింహరావు, ఆర్.ఎం.వో%--%1 డా. జయకృష్ణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుభాన్ హుస్సెన్, టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ డా.ఎస్.రాజేశ్వర్ రావు, టీఎన్జీవో ప్రెసిడెంట్ జి. ప్రభాకర్, సెక్రటరీ కె. యాదిలాల్, చీఫ్ డైటీషియన్ రమేశ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో విమోచన వేడుకలు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం కేంద్రప్రభుత్వ ఆద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే, రాష్ట్ర బీజేపీ చీఫ్ బండి సంజయ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలిండియా ముదిరాజ్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామచందర్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రాజ్, బాలకృష్ణ, నీరజ, సత్యం, చింతల వెంకటేశ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పట్టణంలో భారీగా చేరికలు

**కరీంనగర్ సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీన్మార్ మల్లన్న టీంలో భారీగా చేరికలు జరుగాయి. తీన్మార్ మల్లన్న గారు చేసే 7200 పోరాటంలో అవినీతి రహిత సమాజం కోసం భాగస్వామ్యం కావాలని మేము ముందుకొచ్చాం అంటున్న యువకులు. మల్లన్న చేసే 7200 పోరాటం చాలా గొప్పదని , పేదల బ్రతుకులు మార్చేందుకు, తెలంగాణ రాష్ట్రములో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నాడని మేమంతా కలిసి మల్లన్నతో నడవడానికి సిద్ధమయ్యామని అన్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ, 1200 మంది అమరులై నిర్మించుకున్న తెలంగాణ రాష్టం కల్వకుంట్ల కుటుంబ పాలన నుండి విముక్తి పొందాలంటే తిన్మార్ మల్లన్న టీంతో కలిసి పోరాడాలని, దొరల పాలన తెలంగాణ రాష్ట్రములో అంతమయ్యే వరకు తీన్మార్ మల్లన్న టీం కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, సత్వర న్యాయం జరిగే వరకు పొడతామన్నారు.



## ములుకనూర్‌లో పెరియార్ రామస్వామి ఘనంగా జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండల కేంద్రం ములుకనూర్ అంబేద్కర్ కూడలి వద్ద సంఘ సంస్కర్త, మహనీయుడు పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకర్ 143 వ జయంతిని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ పెండ్యాల బాబు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాడూరి చిరంజీవి, నాయకులు నడిగోటి నరేష్, తాళ్లపల్లి పవన్, వద్లూరి కుమారస్వామి, మాడుగుల ప్రసంగి పాల్, తూముల స్వామి, నల్లగొండ భాస్కర్ దితరులు పాల్గొన్నారు.



## 'అనపురం రమేష్'కు సన్మానం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ వజ్రోత్సవాల్లో బాగంగా రచయిత, గాయకుడు అనపురం రమేష్ ను శనివారం డా. పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సురేఖ, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సంధర్భంగా అనపురం రమేష్ పాడిన పాటలు ఉపాధ్యాయులు, విద్యార్థినిలను అలరించాయి. వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ జాతీయ సమైక్యత గూర్చి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటిపి సుధారాణి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ రచన రాజు, టీచర్లు సుచరిత, శిరిషరాణి, సారిక, ప్రియాంక, మహేశ్, సుభాష్, ఎస్ఎంసి సభ్యులు రమేష్, కుమారస్వామి, నాన్ టీచింగ్ సిబ్బంది రవి, మంజుల, వినోద, రచన, విద్యార్థినిలు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com